ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
గురువారం 19-11-2026 పేజీలు : 16



మహిళల ఆర్థిక స్వావలంబనకు
పెద్దపీట...



- పేద కుటుంబాలకు సర్కారు భరోసా!
- మల్లంపల్లి మండలంలో 215 మందికి నూతన చేయూత పింఛన్లు..
- మహిళా సంఘాలకు రూ.20 కోట్ల రుణాలు
- మూడు స్వయం ఉపాధి దుకాణాలు ప్రారంభించిన మంత్రి సీతక్క.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ

14 పేజీలో...

పేదల పక్షానే ప్రజా ప్రభుత్వం

- పేద ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత
- నూతన చేయూత పెన్షన్లు మంజూరీ ఉత్తర్వులు పంపిణీ
- భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

7 పేజీలో...

యూనిఫాం వెనుక ఉన్న మనసును గెలిచిన శిక్షణ
పోలీసులకు 'మైండ్ పవర్' అస్త్రం!

- ఒత్తిడి, ఆందోళన, వ్యసనం, ఆత్మహత్య ఆలోచనలను జయించేలా 3 రోజుల సైకాలజీ వర్క్‌షాప్
- ఆర్‌బీవీఆర్‌ఆర్ అకాడమీలో 65 మంది పోలీసులకు ప్రత్యేక శిక్షణ
- డీజీపీ దార్శనికతకు సర్వత్రా ప్రశంసలు



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,నవంబర్ 18,విజన్ ఆంధ్ర: పోలీసు అంటే కేవలం యూనిఫాం కాదు, లాఠీ కాదు, తుపాకీ కాదు. ఆ యూనిఫాం వెనుక కూడా ఒక మనసు ఉంటుంది, ఒక కుటుంబం ఉంటుంది, ఒక భావోద్వేగం ఉంటుంది. రోజూ నేరాలు, హత్యలు, రోడ్డు ప్రమాదాలు, కుటుంబ కలహాలు, రాజకీయ ఒత్తిళ్లు, రాత్రింబవళ్లు డ్యూటీలు చూస్తూ పోలీసులు ఎంత మానసిక ఒత్తిడికి గురవుతున్నారో ఎవరికీ తెలియదు. అలాంటి పోలీసుల మనసును కాపాడేందుకు, వారికి మానసిక బలాన్ని ఇచ్చేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ఒక చారిత్రక అడుగు వేసింది.

13 పేజీలో...

ఇందిరమ్మ కుటుంబ బీమా అమలుకు పకడ్బందీ
ఏర్పాట్లు చేయాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు
- ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులో ప్రత్యేక నమోదు కేంద్రాలు
- రూ.2 లక్షల జీవిత బీమా రూ.5 లక్షలకు పెంపు



11 పేజీలో...

తోగర్పల్లిలో అనుమతులు గాలికి

- స్వాతి ప్రమోటర్స్ వెంచర్‌లో అక్రమ భవన నిర్మాణాల దందా!
- 398పి, 401పి, 404పి సర్వే నంబర్లలో పంచాయతీ అనుమతులు లేకుండానే నిర్మాణాలు పూర్తి!
- మాకేం సంబంధం లేదంటున్న అధికారులు.. బాధ్యతల నుంచి తప్పించుకుంటున్నారా?
- అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం.. ఉన్నతాధికారుల విచారణకు డిమాండ్!



కొండాపూర్ (విజన్ ఆంధ్ర నవంబర్ 18) కొండాపూర్ మండలంలో అక్రమ నిర్మాణాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. తొగరుపల్లి గ్రామ పరిధిలోని స్వాతి ప్రమోటర్స్ వెంచర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండానే భవన నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసిన వ్యవహారం స్థానికంగా కలకలం రేపుతోంది. సర్వే నంబర్లు 398పి, 401పి, 404పిలలో గ్రామపంచాయతీ నుంచి నిర్మాణ అనుమతులు పొందకుండానే భవనాలు నిర్మించినట్లు తెలుస్తోంది.

9 పేజీలో...

మధుమేహంతో అవయవాలకు
నిశ్శబ్ద ముప్పు..

- తిమ్మిర్లు, పాదాల పుండ్లను నిర్లక్ష్యం చేయొద్దు!
- చేతులు, కాళ్లలో తిమ్మిర్లు..
- పాదాల్లో మంట, పుండ్లు కనిపిస్తే అప్రమత్తం కావాలి

- డా. జి. హరిచరణ్

హైదరాబాద్: నవంబర్ 18; మధుమేహం అంటే కేవలం రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడమే కాదని, దీర్ఘకాలం పాటు రక్తంలో చక్కెర నియంత్రణలో లేకపోతే శరీరంలోని కీలక అవయవాల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అపోలో హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్, లిపిడాలజిస్ట్ డా. జి. హరిచరణ్ తెలిపారు.

12 పేజీలో...

ప్రతి పేదవాడికి సహాయం అందాలి

– బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్

97 మంది లబ్ధిదారులకు రూ.20.44 లక్షల సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



విజన్ ఆంధ్ర, ఆదిలాబాద్ డెస్క్ నవంబర్ 18: ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాల ద్వారా సహాయం అందాలి అని బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్ అన్నారు బుధవారం నేరడిగొండ మండల కేంద్రంలోని ఏమ్మెల్యే నివాసంలో బోత్ నియోజకవర్గానికి చెందిన 97 మంది లబ్ధిదారులకు రూ. 20 లక్షల 44 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు పంపిణీ చేశారు అనిల్ జాదవ్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని కనుక ప్రతి ఒక్క ప్రభుత్వ పథకం నిజమైన లబ్ధిదారుడు కి చేరాలి అని పేర్కొన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సహాయం అందేలా కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు,బోత్ నియోజకవర్గ దీ=నా పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

మందుబాబుకు వినూత్న శిక్ష.. రూ.3 వేల జరిమానా, ప్లకార్డులతో కమ్యూనిటీ సర్వీస్



మంచిర్యాల (క్రైమ్ రిపోర్టర్), నవంబర్ 18 (విజన్ ఆంధ్ర): మంచిర్యాల పట్టణంలో మద్యం మత్తులో వాహనం నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన కుమ్మరి సురేష్ అనే వ్యక్తికి కోర్టు జరిమానాతో పాటు వినూత్న శిక్ష విధించింది. ట్రాఫిక్ అనలైజర్ పరీక్షలో అతనికి ఏకంగా 347 రీడింగ్ నమోదు కావడంతో, బుధవారం అతడిని మంచిర్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రమేష్ గారి ఎదుట హాజరుపరిచారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసును విచారించిన మెజిస్ట్రేట్.. నిందితుడికి రూ. 3000ల జరిమానా విధించడంతో పాటు, మంచిర్యాల టౌన్‌లో ఒకరోజు పాటు ట్రాఫిక్ నిబంధనలపై ప్లకార్డులు పట్టుకుని కమ్యూనిటీ సర్వీస్ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎండీ హస్నన్ మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల సొంత ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా తీవ్ర ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని, సమాజంలో నడిచేందుకు వారికి క్రమశిక్షణతో కూడిన సన్మార్గం నేర్పాలని సూచించారు. ఒకరు చేసే తప్పుకు ఇతరులు ఇబ్బందులు పడుతున్నారని, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్ల తమ కుటుంబాలతో పాటు ఎదుటివారి కుటుంబాలను సైతం రోడ్డున పడేస్తున్నారని తెలిపారు. వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని ఆయన కోరారు

వడ్డెర సంఘం నూతన సభ్యులకు న్యాయవాది ఖాందేశ్ శ్రీనివాస్ సన్మానం



ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 18 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పట్టణంలోని వడ్డెర కాలనీలో వడ్డెర సంఘం ఇటీవల నూతనంగా ఎన్నికైన పెద్ద మనుషులను మున్సిపల్ కౌన్సిలర్ నాగేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పిసిసి మాజీ కార్యదర్శి ప్రముఖ సీనియర్ న్యాయవాది ఖాందేశ్ శ్రీనివాస్ హాజరై నూతనంగా ఎన్నికైన పెద్ద మనుషులకు శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఖాందేష్ శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి నూతన సభ్యులు కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అమలవుతున్న అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలయ్యేలా ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి గారి సహకారంతో కృషి చేస్తామని వడ్డెర సంఘం అభివృద్ధికి నిధులు మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగేంద్ర పట్టు చేనేత సహకార సంఘం డైరెక్టర్ ఖాందేశ్ సత్యం యువజన కాంగ్రెస్ నాయకులు మక్కల సంతోష్ మక్కల సాయినాథ్ బండారి నరేష్ బాజన్న మరియు వడ్డెర సంఘం పెద్దలు గండికోట రాజన్న మాగిని ఎల్లయ్య మక్కల ఎల్లయ్య సాయిలు దండుగుల వెంకటి పల్లపు సురేష్ బండారి పోశెట్టి మక్కల నాగేష్ పిట్ల బాబురావు సంతోష్ నర్ర సాయిలు మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని నిర్మాణాలు, షెడ్ల సీజులు సరే..కూల్చివేతలెప్పుడు..

- అనుమతి లేని నిర్మాణాలు, షెడ్ల సీజులు సరే..కూల్చివేతలెప్పుడు..

- అక్రమ షెడ్లలో భారీ అగ్నిప్రమాదాలతో ప్రజల భయాందోళన...

- ఫిర్యాదులు చెత్తబుట్టకు అంకితం..

- నిర్మాణ దారులతో అధికారుల కుమ్మక్కు..ప్రమాదకర సెల్లార్లు, నిబంధనలు ఉల్లంగించే షెడ్ల నిర్వహణకు అనుమతులు..

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 19 : కూకట్ పల్లి జోన్ ఆల్విన్ కాలనీ సర్కిల్ పరధిలో ప్రమాదకర సెల్లార్ నిర్మాణాలు, అనుమతి లేని ఆదనపు ఫ్లోర్ లతో భవనాలు, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ షెడ్లు కొనసాగుతున్నా సంబంధిత విభాగం అధికారులు గుర్తించలేకపోతున్నారు. వారి వారి విధుల్లో చేపట్టాల్సిన పనులను పక్కన పెట్టి అక్రమ దారులవద్ద అందినకాడికి దండుకుంటూ అక్రమ నిర్మాణాలను పూర్తిగా సహకరిస్తున్నారు. ముఖ్యంగా సీఎంసి పరాధిలోని ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలో నిబంధనలు పాటించని నిర్మాణాలపై చర్యలు తీసుకునే అధికారులు లేకపోవడం దురదృష్టకరం. ఫిర్యాదులను చెత్తబుట్ట దాఖల్ చేస్తూ అక్రమ నిర్మాణదారులకు పూర్తి సహాయ సహకారాలను అందిస్తూ వారి ఖజానా నింపుకుంటూ, సీఎంసి ఖజానాకు గండి కొడుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పక్క సర్కిల్లో ఫిర్యాదులు అందిన తక్షమే డీసీ, టౌన్ ప్లానింగ్ ఇతర విభాగాల అధికారులు ఆయా నిర్మాణాలను పరిశీలించి నిబంధనలు ఉల్లంఘించారని గుర్తించిన వెంటనే కూల్చివేతలు చేపట్టి అక్రమ నిర్మాణదారుల్లో భయాన్ని సృష్టిస్తారు. అయితే ఆల్విన్ కాలనీ సర్కిల్లో అందుకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలను, అనుమతి లేని షెడ్ల ను ప్రోత్సహిస్తూ తమ జేబులు నింపుకుంటున్నారు.

తూతూ మంత్రంగా సీజులు..

ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న అనుమతి లేని ప్రమాదకర సెల్లార్, అదనపు ఫ్లోర్లతో నిర్మాణాలు అక్రమ షెడ్ల పై ప్రజావాణిలో ఎవరైనా ఫిర్యాదు చేసి అధికారులపై వత్తిడి తెస్తే తప్ప ఆయా నిర్మాణాలు ఆయా విభాగాల అధికారులకు కనబడవు. అయితే ఆయా ఫిర్యాదుల్లో వారి జేబులు నింపని నిర్మాణాలను, అక్రమ షెడ్లను తక్షణమే కూల్చివేసేందుకు వెళ్లారు తప్ప వారి చేతులు తడిపిన అక్రమ నిర్మాణాలను, షెడ్లను కూల్చరు. వత్తిడి పెరిగితే 20 మీటర్ల రిబ్బెన్ ను ఆయా నిర్మాణాలకు తగిలించి సీజ్ చేశామని ప్రకటించుకుంటారు. రెండు మూడు రోజుల్లో ఆ రిబ్బెన్ కాస్త గాలికి తెగిపడి పొగ నిర్మాణ దారులు అక్రమ నిర్మాణాన్ని, అనుమతి లేని షెడ్లను పూర్తి చేసి కొన్ని రోజుల్లోనే ప్రారంభించుకున్న సందర్భాలు ఆల్విన్ కాలోని సర్కిల్ పరిధిలో కనిపిస్తాయి. ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పట్టుంచోకోక పోవడంతో సర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న అధికారులు ఆడిందే ఆటగా, పడింది పాటగా కొనసాగుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అందుకు ఆల్విన్ కాలనీ సర్కిల్ ఒక ఉదాహరణ. ఇప్పటికే ఉన్నతాధికాయులు మేల్కొని ఆల్విన్ కాలనీ లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు, సెల్లర్లు, అనుమతి లేని షెడ్లను గుర్తించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

షెడ్లలో ప్రమాదలపై ప్రజలు భయభ్రాంతులు..

నివాస ప్రాంతాల్లో నిబంధనలను ఉల్లంగిస్తూ అక్రమ షెడ్లను ఏర్పాటు చేసి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో జరిగిన అగ్నిప్రమాదలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రమాదం జరిగే వరకు అక్కడ ఏర్పాటు చేసి వ్యాపారాలు చేస్తున్న అక్రమ షెడ్ల విషయం సంబంధిత అధికారులకు తెలియకపోవడం విడ్డురం. కిందిస్థాయి సిబ్బంది అక్రమ షెడ్ల వద్ద అందినకాడికి దండుకుంటు పై అధికారులకు సమాచారం ఇవ్వడంలేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏది ఏమైనా ప్రమాదకర అక్రమ నిర్మాణాలు, అనుమతి లేని షెడ్లను అధికారుల పరిశీలన కరువవ్వడంతో ప్రమాదాలు సంభవించి ప్రజల ప్రాణాలు, ఆస్తి నష్టాలు జరుగుతున్నాయి. ఆల్విన్ కాలనీ పైప్లైన్ రోడ్ లోని అక్రమ సెల్లర్, అదనపు ఫ్లోర్ల నిర్మాణం, చిత్తరమ్మ ఆలయం సమీపంలోని అక్రమ షెడ్లు ఎందుకీ ఉదాహరణ. ఉన్నతాధికారి దృష్టి పెట్టి అక్రమ నిర్మాణాలు, సెల్లర్లు, ప్రమాదర షెడ్లను పరిశీలించి ప్రమాదాలు జరగకముందే కూల్చివేసి సీఎంసి నిధులను కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



కుకునూరుపల్లికి నూతన పీఏసీఎస్!

- రాష్ట్రవ్యాప్తంగా 240 నూతన సహకార సంఘాల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతి

- రైతులకు ప్రయోజనాలతో పాటు స్థానిక నేతలకు రాజకీయంగా అవకాశం

కుకునూరుపల్లి, నవంబర్ 18, విజన్ ఆంధ్ర: కుకునూరుపల్లి ప్రాంతంలో నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఏర్పాటు కానుంది. రాష్ట్రవ్యాప్తంగా 240 నూతన పీఏసీఎస్‌ల ఏర్పాటుకు అనుమతిస్తూ వ్యవసాయ, సహకార శాఖ ఈ నెల 11న మెమో జారీ చేసింది. ఈ ఏర్పాటు ద్వారా రైతులకు సహకార సేవలు చేరువ కావడంతో పాటు, స్థానిక రాజకీయ నాయకులకు కూడా సహకార రంగంలో ప్రాతినిధ్యం వహించే అవకాశం కలగనుంది.

ఘనంగా లక్ష్మీనర్సింహస్వామి ఉత్సవాలు




అందోల్, నవంబర్ 18(విజన్ ఆంధ్రప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గంలో లక్ష్మీనర్సింహస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా వేడుకలు జరిగాయి.ఆలయ కమిటీ నిర్వహకులు ఉదయం 6 గంటలకు స్వామి వారికి సుప్రభాత సేవా,8 గంటలకు గణపతి పూజ,అభిషేక కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు బసన్న గారి బలరాం బాలకిషన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు వందలాదిగా తరలివచ్చినట్లు వారు తెలిపారు.అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించినట్లు తెలిపారు.

ఘనంగా బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన సదాశివపేట బిజెపి మండల పార్టీ నాయకులు

సదాశివపేట: విజన్ ఆంధ్ర: సంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి జన్మదిన వేడుకలను సదాశివపేట బిజెపి పార్టీ అధ్యక్షుడు కర్ణం ఆదిత్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆర్ సి పురం లోని నివాసంలో సదాశివపేట మండల బిజెపి పార్టీ నాయకులు, అభిమానులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు.



ప్రజల సమస్యలపై ఎస్పీ ప్రత్యేక దృష్టి

- ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి..

-పోలీస్ అధికారులకు ఆదేశాలు



బైంసా :నవంబర్ 18:విజన్ ఆంధ్ర. బైంసా: ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల పోలీస్ అధికారులను ఆదేశించారు.

బైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన గ్రీవెన్స్ డేలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, చట్టప్రకారం చర్యలు తీసుకుంటూ త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.కుటుంబ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులకు సంబంధించి షీ టీం సిబ్బంది ఇరువర్గాలకు కౌన్సెలింగ్ నిర్వహించి, పరస్పర అవగాహనతో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. బైంసాలోనే కౌన్సెలింగ్ సదుపాయం కల్పించడంపై బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గతంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలలో అందిన ఫిర్యాదుల పరిష్కార స్థితిపై ఎస్పీ సమీక్షించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు గ్రీవెన్స్ డే వేదికగా ఉపయోగపడుతుందని ఎస్పీ పేర్కొన్నారు.

కేసుల సత్వర పరిష్కారానికి 'లోక్ అదాలత్'

అస్త్రం: జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీరయ్య



మంచిర్యాల (క్రైమ్ రిపోర్టర్), నవంబర్ 18 (విజన్ ఆంధ్ర): రాజీవడదగిన కేసులను ఇరువక్షాల అంగీకారంతో సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునేందుకు కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి వీరయ్య సూచించారు. నవంబర్ 21న నిర్వహించనున్న ప్రత్యేక లోక్ అదాలత్‌పై మంచిర్యాల జిల్లా బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయాధికారులు, న్యాయవాదులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని, రాజీ మార్గమే రాజమార్గమని హితవు పలికారు. సాధారణ కోర్టు విచారణలతో పోలిస్తే లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు సత్వర న్యాయం లభించడమే కాకుండా, సమయం, డబ్బు ఆదా అవుతాయన్నారు. లోక్‌అదాలత్‌లో రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే ఇరువురికీ న్యాయం లభించినట్టేనని, పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు.

?ఈ నెల 21న జరిగే ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన, వైవాహిక జీవిత సంబంధిత వివాదాలు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదాలు తదితర రాజీకి అవకాశం ఉన్న అన్ని కేసులను ఇరుపక్షాల సమ్మతితో పరిష్కరిస్తామని, కక్షిదారులు ఈ మంచి అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ నిర్మల, జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ నిరోషా, స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ సమిండ్ల రవేష్, స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఎక్సైజ్ తేజ, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మంజుల, జాయింట్ సెక్రటరీ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి

- సీఎం సిద్దిపేట సభను విజయవంతం చేయండి

- పార్టీ శ్రేణులకు మెదక్ పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు పిలుపు



కుకునూరుపల్లి, నవంబర్ 18, విజన్ ఆంధ్ర:: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం సిద్దిపేటకు వెళ్తున్న క్రమంలో కుకునూరుపల్లిలో కొద్దిసేపు ఆగిన ఆయన, సిద్దిపేట డీసీసీ అధ్యక్షురాలు తూంకుంట అంక్షరెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఈ నెల 19న సిద్దిపేటలో నిర్వహించే ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, వాటి ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికీ వివరించాలన్నారు. నాయకులు, కార్యకర్తలు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. పార్టీ బలోపేతానికి సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కొంతం కర్ణాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యం, ఉపసర్పంచ్ దొంతి సత్యం, ఈగ తిరుపతి, బోడపట్ల రమేష్, నాగులపల్లి ప్రభాకర్, గొడుగు బాబు, ఇండ్ల శ్రీకాంత్, యాట చంద్రం, అంజయ్య తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాల పంపిణీ

- విద్యాభివృద్ధికి ప్రజా ట్రస్ట్ చేయూత



బాసర :నవంబర్ 17:విజన్ ఆంధ్ర : కిర్గుల్: గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో కిర్గుల్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేశారు.ప్రజా ట్రస్ట్ చైర్మన్ శ్రీ కిహన్‌రావు పాటిల్ అనివార్య కారణాల వల్ల కార్యక్రమానికి హాజరు కాలేకపోయినప్పటికీ, విద్యార్థులకు పుస్తకాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. విద్యార్థుల చదువుకు తోడ్పాటు అందించడం, గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి సహకరించడం ప్రజా ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.ప్రతి విద్యార్థి విద్యలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆల్ ఇన్ వన్ పుస్తకాలను అందించిన శ్రీ భోస్లే మోహన్‌రావు పాటిల్ ప్రజా ట్రస్ట్ సేవలను వలువురు అభినందించారు.

అల్లకొండ బస్సు కు అరవై తొమ్మిది సంవత్సరాలు

బాల్కొండ (నిజామాబాదు జిల్లా) విజన్ ఆంధ్ర నవంబర్ 18:– 1947 దేశ స్వాతంత్ర అనంతరం 2026 నాటికి అల్లకొండ బుంగ మూతి ఎర్ర బస్సు కు అరవై తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుంది. వివరాల్లోకి వెళితే 1939 లో నిజాం స్టేట్ బస్ దేశంలోనే మొట్ట మొదటి రోడ్డు మార్గం ద్వారా వెళ్లే బస్ పూర్వం అల్లకొండ నుండి వీరపట్నం వరకు గల దూరానికి బస్ ఛార్జి 5 అన పైసలే ఈ బుంగ మూతి ఎర్ర బస్సు ఆ రోజుల్లో 25 మంది ప్రయాణికుల కేపాసిటీ తోనే అల్ల కొండ మీదుగా బయలు దేరి దుదిగామ నేటి (దూద్ గాం), ద్వారా యేరు ఘాట్ (నేటి బట్టాపుర్ రాళ్ల కొండలు అనుకొనే నేటి (ఎర్రట్ల),ద్వారా వరిసే కొండ నేటి (వర్షకొండ) గమ్మి రాల నేటి (గుమ్మిర్యాల) నుండి వీర పట్నం నేటి (ఇబ్రహీంపట్నం) చేరుకొనేది, రోజుకు కేవలం (02) ట్రిప్పులే నడిచేది ఈ బస్సుకు డ్రైవర్ గ ఇప్పుడు బాల్కొండ లో ఉన్న వొలి బాయి బైక్ మెకానిక్ స్వయానా పెద్దన్న పేరు సమీ బాయి (స్వర్గస్తులై పోయారు)పై ఎర్ర బస్సుకు ఇంజిన్ లో ఏదైనా ప్రాబ్లెమ్ వస్తే ఆ ప్రాబ్లెమ్ ను సరిచేసే వ్యక్తి పేరు అక్బర్ డ్రైవర్ (ఈ యన ఇల్లు ప్రస్తితం ఉన్న పోస్ట్ ఆఫీస్ వెనుక వైపు శితిలా వస్తాలో ఉంది. ఆ రోజుల్లో ఎర్ర బస్సులో ప్రయాణం చేసే నాది పెద్దలు తమ వెంట సద్ది ముల్లె అంటే ఎల్లి గడ్డ కారం లేదా తొక్కు(వక్క కారం) అన్నం పట్టుకొని మధ్యలో తినే వారు. ఈ పై అనుభవాలు నా చిన్నప్పుడు మా మాత్రుమూర్తి



లింబాయి మా అమ్మ పుట్టిన ఉరైనా వీరపట్నం నేటి (ఇబ్రహీం పట్నం) వెళ్లిన నాటి ఎర్ర బుంగ మూతి బస్ ప్రయాణ సంఘటనలు బాల్కొండ కు చెందిన సీనియర్ సిటిజన్ సీనియర్ జర్నలిస్ట్, చరిత్ర కారులైన బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు నెమరు వేసుకున్నారు.

షార్ట్ సర్క్యూట్ ప్రమాదం వల్ల సర్వం కోల్పోయిన కుటుంబాన్ని ఆదుకోవాలి

- ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సదన్ మహారాజ్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 18 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గుబ్బడి గ్రామపంచాయతీ పరిధిలో గల మెదబోయిన పోచయ్య ఇల్లు మంగళవారం ఉదయం షార్ట్ సర్క్యూట్ ప్రమాదం వల్ల పూర్తిగా కాలిపోయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ధర్మసమాజ్ పార్టీ నాయకులు గ్రామానికి వచ్చి బాధితులని పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షార్ట్ సర్క్యూట్ ప్రమాదం వల్ల ఇల్లు ఇంటి సామాగ్రితొ పాటు పూర్తిగా దగ్ధమైపోయి కనీస సౌకర్యాలు కూడా లేకుండా పోయినటువంటి పరిస్థితి ఉందని ఒంటిమిది బట్టలు తప్ప ఏమి మిగలకుండా కాలిపోయిందన్నారు.బాధితుడి ఇల్లు పూర్తిగా కాలిపోవడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారాన్ని చెల్లించాలని అధికారులను కోరారు.అధికారులు పూర్తిస్థాయి నివేదికని సత్వరమే కలెక్టర్ కి అందించాలని బాధితులకు సత్వర న్యాయం జరిగేలా



చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వోద్దిరాల సతీష్ మండల నాయకుల లింగాల పరశురాములు బత్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లిలో 40 మంది లబ్ధిదారులకు ఆసరా పింఛన్ల మంజూరు పత్రాలు అందజేత!

కొండాపూర్, (విజన్ ఆంధ్ర నవంబర్ 18): మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో 40 మంది లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్ల పత్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో మంజూరైన ఈ పింఛన్ల పత్రాలను గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు, సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు అండగా నిలుస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. నూతనంగా 40 మంది లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు చేయడం సంతోషకరమని, ఈ పింఛన్లు వారి జీవనానికి ఆర్థిక భరోసా కల్పిస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, ఉపసర్పంచ్ నర్సింలు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, మల్కాపూర్ ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



మూడేళ్లయినా బీసీ కామారెడ్డి హామీలు అమలు కాలేదు

- బీసీలకు ఇచ్చిన 21 హామీలు వెంటనే అమలు చేయాలి

- బీసీ జేఏసీ కన్వీనర్ మేకల వీరన్న యాదవ్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 17 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ లో బుధవారం రోజున బీసీ జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడేళ్లయిన అమలు కాలేదు అన్నారు. బీసీ జేఏసీ కన్వీనర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ 2023 నవంబర్ 10న కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 21ప్రధాన హామీలను ప్రకటించిందని నేటికీ మూడు సంవత్సరాలు పూర్తి అయినవని,బీసీల అభ్యున్నతి,ఆర్థిక సాధికారత,విద్యా అభివృద్ధి,ఉద్యోగ అవకాశాలు,రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై అనేక వాగ్దానాలు చేసింది కాని ఆ హామీలను నమ్మిన బీసీ సమాజం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతు రాజకీయ మద్దతును అందించిందన్నారు. ఇంతవరకు అమలు చేయలేదని ఆరోపించారు.ఇప్పటి కైనా సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,,బీసీ సంక్షేమ శాఖ మరియు



రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రకటించాలని కోరారు.బిఎస్పి నియోజకవర్గం ఇంచార్జి పశ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ హామీల అమలు చేయలేని బీసీ రాష్ట్ర మంత్రులు 42% రిజర్వేషన్ బీసీలకు ఇవ్వటానికి 9వ షెడ్యూల్ లో చేర్చలేని కేంద్ర మంత్రిబండి సంజయ్ రాజీనామా చేయాలన్నారు.ఈ సమావేశంలో జేఏసీ నాయకులు నాంపల్లి సమ్మయ్య,అబ్బరబోయిన రవీందర్, ముంజ నారాయణ గౌడ్,పెట్టుగడి కనకరాజు, గొర్ల ఐలేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



డిజిటల్ రేషన్ కార్డులు పంపిణీ

దండేపల్లి 18నవంబర్ (విజన్ ఆంధ్ర) దండేపల్లి మండలంలోని తాళ్ల పేట గ్రామంలో బుధవారం డిజిటల్ రేషన్ కార్డులు లబ్ధి దారులకు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుర్సింగా కళావతి, ఉప సర్పంచ్ పుట్టపాక తిరుపతి, మాజీ ఏంపి టీ సి కంది హేమలత సతీష్కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వరూప , జిపిఓ తిరుమల, నాయకులు మార్డుకోల్ల ప్రభాకర్, లక్ష్మణ్ గౌడ్, జైనేని రాజయ్య, మ్యాడ దయాకర్, దావూద్ ఖాన్, విమలా, కారోబార్ శ్రీనివాస్, లు పాల్గొన్నారు,

సమగ్ర భూ సర్వేకు సహకరించండి



దండేపల్లి 18నవంబర్ (విజన్ ఆంధ్ర) సమగ్ర భూ సర్వే గ్రామస్థులు సహకరించాలని దండేపల్లి తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే , అన్నారు బుధవారం మండలంలోని నాగసముద్రం గ్రామ సభ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుగుణ,గ్రామస్థులు పాల్గొన్నారు,

మార్కండేయ ఆలయంలో హుండీ లెక్కింపు

- ఆలయ అభివృద్ధి, నిత్య పూజలకు కానుకల ఆదాయం వినియోగం

కుకునూరుపల్లి , నవంబర్ 18, విజన్ ఆంధ్ర : కొండపాక మండల కేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయ దేవాలయంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మంతెన నాగరాజు అధ్యక్షతన కమిటీ సభ్యులు, భక్తుల సమక్షంలో హుండీని తెరిచి కానుకలను లెక్కించి నమోదు చేశారు. భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకల ఆదాయాన్ని ఆలయ అభివృద్ధి పనులతో పాటు నిత్య పూజా కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు అధ్యక్షుడు మంతెన నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో దూడం ఆనంద్, మామిడాల మంతెన భరత్, చంద్రమౌళి, మంతెన కిషన్, మామిడాల బాలయ్య, మంతెన యాదగిరి, పేర్ల కిరిటి, షేర్ల బలరాం తదితరులు పాల్గొన్నారు.



పెరిగిన పింఛన్ల హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి!

- కొండాపూర్‌లో 53 మందికి నూతన ఆసరా పింఛన్లు పంపిణీ.

- పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలి : సర్పంచ్ శ్రవంతి అమరేందర్ రెడ్డి



కొండాపూర్ (విజన్ ఆంధ్ర నవంబర్ 18) : మండల కేంద్రమైన కొండాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో 53 మంది అర్హులైన వితంతువులు, గీత కార్మికులు, దివ్యాంగులకు నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్ల పత్రాలను గ్రామ సర్పంచ్ శ్రవంతి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసరా పింఛన్లు పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్లు పెంచుతామని ప్రభుత్వం ఇచ్చిన హామీని గుర్తు చేశారు. హామీ మేరకు ప్రకటించిన పెంపును ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. అర్హులైన వారందరికీ పెరిగిన పింఛన్లు అందించి పేద కుటుంబాలకు మరింత ఆర్థిక భరోసా కల్పించాలని అన్నారు.

పింఛన్ల పెంపుపై ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెరిగిన పింఛన్లు అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఓం ప్రకాష్, ఉపసర్పంచ్ రాజు, వార్డు సభ్యులు, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ శిబిరాన్ని సందర్శించిన భూపాలపల్లి సీఐ చెన్నూరి శ్రీనివాస్



భూపాలపల్లి నవంబర్ 18 (విజన్ ఆంధ్ర) భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ -- సింగరేణి కాలరీస్ జిల్లా అసోసియేషన్, భూపాలపల్లి ఏరియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల పయోనీరింగ్ అండ్ క్యాంప్ క్రాఫ్ట్ ట్రైనింగ్ శిబిరాన్ని భూపాలపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చెన్నూరి శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులతో సీఐ మాట్లాడి, వారికి పలు విలువైన సూచనలు చేశారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే క్రమశిక్షణ, సమయపాలన, సేవాభావం, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. స్కౌటింగ్ ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యసాహసాలు, సామాజిక బాధ్యత పెంపొందుతాయని పేర్కొన్నారు. చదువుతో పాటు సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం, పరిసరాల పరిశుభ్రతను పాటించడం, ప్రకృతిని పరిరక్షించడం వంటి మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను తమ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శిక్షణ శిబిరంలో విద్యార్థులు ప్రదర్శించిన పయోనీరింగ్ నైపుణ్యాలు, క్యాంప్ క్రాఫ్ట్ కార్యక్రమాలను పరిశీలించి అభినందించారు.భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎ. రాజేశ్వర్ రెడ్డి సహకారంతో స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ స్కౌట్ డెన్‌ను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు ఏరియా యాజమాన్యం అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమని తెలిపారు.నవంబర్ 17 నుంచి 19వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ శిక్షణ శిబిరంలో సుమారు 100 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓసినలు సాయి నిరంజన్,సుధాకర్,లీడర్ ఆఫ్ ధ కోర్స్ శక్తికుమార్,శ్రీనివాస రావు,స్వామి రాజమౌళి,రమేశ్,సరిత, లక్ష్మి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్ గ్రామపంచాయతీ వద్ద చేయూత పింఛిని పంపిణీ చేసిన గ్రామపంచాయతీ సభ్యులు

విజన్ ఆంధ్ర హత్నూర : అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం చేయూత పింఛన్ లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని గ్రామపంచాయతీ వార్డు సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా దౌల్తాబాద్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ శేఖర్ గౌడ్ గ్రామపంచాయతీ సభ్యులు గౌస్. శ్రీనివాస్. శ్రావణ్ సాయి వెంకటేష్ రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పింఛన్ లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు ఒంటరి మహిళలకు దివ్యాంగులు వితంతువులకు వృద్ధులకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వారు తెలిపారు నిరుపేద కుటుంబాలకు ఆత్మగౌరవంతో జీవించేందుకు తోడ్పడే భరోసా అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు



మాజీ ఎమ్మెల్యే దంపతులకు పెళ్లిరోజు శు భాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 18 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం స్థానిక బిఆర్ఎస్ నాయకులు బుధవారం రోజున హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సమితసతీష్ కుమార్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా హనుమకొండలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వివాహ వార్షికోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దంపతులను కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సత్కరించారు. పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతారావును మర్యాదపూర్వం కలిశారు. మంగళవారం పుట్టినరోజు అయిన సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుగులోతు రాజునాయక్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ ఇరుగు రమేష్, మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్యా రాజునాయక్, మురవత్ శ్రీను నాయక్, పాల్గొన్నారు.

తానూర్ జాతరకు ప్రత్యేక బస్సులు నడపాలి

బైంసా డిపో మేనేజర్‌కు ఆలయ కమిటీ సభ్యుల వినతి

తానూర్ :నవంబర్ 17:విజన్ ఆంధ్ర తానూర్: తానూర్‌లో నిర్వహించనున్న కార్తీక పౌర్ణమి జాతరకు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడపాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు బైంసా ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా తానూర్‌కు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు జాతకకు ముందు రోజు నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా భక్తుల రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు నడిపి రవాణా సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్‌ను విజ్ఞప్తి చేశారు.దీనిపై ఆర్టీసీ అధికారులు సానుకూలంగా స్పందించి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

సింగరేణి కార్మికుడి కుటుంబానికి కోటి రూపాయల బీమా చెక్కు



బెల్లంపల్లి నవంబర్ 18 విజన్ ఆంధ్ర : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సింగరేణి కార్మికుడు పులి మూర్తి కుటుంబానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోటి రూపాయల బీమా చెక్కును అందజేసింది. బెల్లంపల్లి యూనియన్ బ్యాంకులో శాలరీ ఖాతా కలిగి ఉండటంతో బ్యాంకు బీమా పథకం కింద ఈ మొత్తం మంజూరైంది.

బ్యాంకు హైదరాబాద్ జోనల్ మేనేజర్, సీజీఎం రవీంద్రబాబు, రీజినల్ మేనేజర్, డీజీఎం నటరాజ్, బెల్లంపల్లి శాఖ మేనేజర్ చందన్ కుమార్ చేతుల మీదుగా మృతుడి భార్య, తల్లికి కోటి రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సీజీఎం మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడు బ్యాంకు అందించే బీమా సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. ఆపద సమయంలో బీమా కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు.

పేదవారి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- లబ్ధిదారులకు చేయూత ఆసరా పింఛన్ మంజూరు పత్రాలు అందజేత.
- సర్పంచ్ విజయలక్ష్మి శివానంద్ గౌడ్.



సదాశివపేట : విజన్ ఆంధ్ర : సదాశివపేట మండలంలోని నాగులపల్లి గ్రామంలో లబ్ధిదారులకు చేయూత ఆసరా పింఛన్ మంజూరు పత్రాలను సర్పంచ్ విజయలక్ష్మి శివానంద్ గౌడ్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మి శివానందగౌడ్ మాట్లాడుతూ తమ గ్రామంలో నూతన పింఛన్ లబ్ధిదారులకు ముంజలు పత్రాలను స్వయంగా అందజేసి వారికి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారి సంక్షేమం కోసమే కృషి చేస్తుందని, పేదవారిని దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ పథకాలను చేపట్టడం జరుగుతుందన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. నూతన పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్మారావు, వార్డు మెంబర్లు బాలయ్య, ఎల్లకొండ నరసింహులు, సాయిలు, నాగమణి, నర్సింలు గౌడ్, మాజీ సర్పంచ్ గొల్ల అంజన్న, గ్రామ పెద్దలు విట్టల్, ఆనంద్ స్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత స్టేషనరీ పంపిణీ

- ఝరి కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలకు ఐటీడీఏ సహకారం

గాదిగూడ, నవంబర్ 18(విజన్ ఆంధ్ర):మండలంలోని ఝరి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని అన్ని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం, ఐటీడీఏ సౌజన్యంతో అందించిన ఉ చిత స్టేషనరీ సామగ్రిని బుధవారం సాయంత్రం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పెన్సిల్ బాక్సులు, కలర్ పెన్సిళ్లు, ఎరేజర్లు, షార్పనర్లు, డ్రాయింగ్ పుస్తకాలు, స్కేళ్లు తదితర సామగ్రిని అందజేశారు.అనంతరం స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం రాథోడ్ రవీందర్, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ కే. ఈటా మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా స్టేషనరీ అందించడం అభినందనీయమన్నారు. ఈ సామగ్రి విద్యార్థుల చదువుతోపాటు చిత్రలేఖనం వంటి సృజనాత్మక అంశాల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా మారుమూల, అట్టడుగు ప్రాంతాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం, ఐటీడీఏ అందిస్తున్న ప్రోత్సాహం ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నార్నూర్, గాదిగూడ మండలాల్లో చేయూత పింఛన్ల పంపిణీ

- లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే కోవా లక్ష్మి
-రెండు మండలాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తాం



గాదిగూడ, నవంబర్ 18(విజన్ ఆంధ్ర) : నార్నూర్, గాదిగూడ మండలాల్లో అర్హులైన లబ్ధిదారులకు చేయూత పింఛన్లను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి పంపిణీ చేశారు. నార్నూర్ మండలంలోని రాజులగూడ గ్రామంలో సుమన్‌బాయి ఫంక్షన్‌హాల్ గాదిగూడ రైతువేదిక కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. పింఛన్లు, రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. రెండు మండలాల్లోనూ అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.

వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి

ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రానున్న వేసవిలో నార్నూర్, గాదిగూడ మండలాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా సర్పంచులు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లోని చెరువులు, బావులు, ఇతర నీటి వనరులను గుర్తించి నీటి లభ్యతను పరిశీలించాలన్నారు. అవసరమైతే వ్యవసాయ బావుల నుంచి గ్రామాలకు పైపులైన్లు, మోటార్ల ద్వారా నీటిని సరఫరా చేసే ఏర్పాట్లకు కలెక్టర్‌తో మాట్లాడి నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తానని చెప్పారు.

అర్హులందరికీ పింఛన్లు అందేలా చర్యలు

గ్రామాల్లో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగుల్లో పింఛన్లు అందని అర్హులను సర్పంచులు గుర్తించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచులతో కలిసి అర్హుల వివరాలను సేకరించి ఎంపీడీఓకు నివేదిక అందించాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వృద్ధాప్య, వితంతు తదితర పింఛన్లను రూ.4 వేలకు, దివ్యాంగుల పింఛన్లను రూ.6 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. కొత్తగా మంజూరైన వారితోపాటు పాత పింఛనుదారులకు కూడా పెంచిన మొత్తాన్ని అందించాలని అన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ ఆడ చంద్రకళ రాజు,ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సత్యనారాయణ్ రెడ్డి, ఎంపిఓ గంగాధర్, మాజీ వైస్ ఎంపీపీ యోగేష్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిడాం వామన్,ఇంద్రవెల్లి మార్కెట్ వైస్ చేర్మెన్ సోయం మారుతీ,ఎంపీడీఓ పుల్లారావు, సీడీపీఓ శారద, ఎంపీఓ మహేష్, స్థానిక సర్పంచ్ తోడసం రేణుక నాగోరావు, పీఏసీఎస్ చైర్మన్ ఆర్.ఎస్. సురేష్, ఏఎంసీ డైరెక్టర్ కైలాస్ జాదవ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు కనక సత్యనారాయణ,పూసం బాధిరావ్,నార్నూర్,గాదిగూడ మండలాల వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

డిజిటల్ రేషన్ కార్డులు పంపిణీ



దండేపల్లి 18నవంబర్ (విజన్ ఆంధ్ర) దండేపల్లి మండలంలోని తాళ్ల పేట గ్రామంలో బుధవారం డిజిటల్ రేషన్ కార్డులు లబ్ధి దారులకు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుర్సింగా కళావతి, ఉప సర్పంచ్ పుట్టపాక తిరుపతి, మాజీ ఏంపి టీ సి కంది హేమలత సతీశ్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వరూప , జిపిఓ తిరుమల, నాయకులు మార్డుకోల్ల ప్రభాకర్, లక్ష్మణ్ గౌడ్, జైనేని రాజయ్య, మ్యాడ దయాకర్, దావూద్ ఖాన్, విమలా, కారోబార్ శ్రీనివాస్, లు పాల్గొన్నారు,

తాళ్ళపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



దండేవల్లి నవంబర్ 18(విజన్ ఆంధ్ర) దండేపల్లి మండలంలోని తాళ్ళపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్,బుధవారం తనిఖీ చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని, మాత శిశు సంరక్షణ నూటికి నూరు శాతం నమోదు చేయాలని సూచించారు, ప్రసవసంబంధిత అవడానికి తగు వ్యాయామాలు, అమ్మ బడి,అంబులెన్స్ సేవలు,సక్రమంగా చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వంశీ కృష్ణా, మార్త, జిల్లా మాస్ మీడియా బుక వెంకటేశ్వర్, అవగాహన కార్యక్రమం చేశారు,

అనుమతులు జీ ప్లస్ టూ.. నిర్మాణాలు ఐదారు అంతస్తులు!

- మల్కాపూర్‌లో నిబంధనలకు తూట్లు..

- అదనపు అంతస్తుల నిర్మాణాలు జోరు!

- పంచాయతీ అనుమతుల పేరుతో ఇష్టారాజ్యం.. పట్టించుకోని అధికారులు!

- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి..

- అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట ఎప్పుడు?

కొండాపూర్ (విజన్ ఆంధ్ర నవంబర్ 18) : అనుమతులు రెండు అంతస్తులకు.. నిర్మాణాలు మాత్రం ఐదారు అంతస్తులకు! ఇదీ కొండాపూర్ మండల పరిధిలోని మేజర్ గ్రామమైన మల్కాపూర్‌లో కొనసాగుతున్న భవన నిర్మాణాల పరిస్థితి. పట్టణానికి ఆనుకొని ఉండటంతో మల్కాపూర్‌లో రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు, ఇళ్ల నిర్మాణాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇదే అదనుగా కొందరు భవన యజమానులు గ్రామపంచాయతీ నుంచి పొందిన అనుమతులకు మించి అదనపు అంతస్తులు నిర్మిస్తున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.

జీ ప్లస్ టూ అనుమతులతో ఐదారు అంతస్తులా?

గ్రామపంచాయతీ పరిధిలో 350 చదరపు గజాల వరకు జీ ప్లస్ టూ నిర్మాణాలకు మాత్రమే అనుమతులు ఉన్నప్పటికీ, కొన్ని చోట్ల ఐదారు అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. అనుమతులు తీసుకునే సమయంలో ఒక విధంగా వ్యవహరిస్తూ, నిర్మాణాల సమయంలో నిబంధనలకు విరుద్ధంగా అదనపు అంతస్తులు చేపడుతున్న పరిస్థితి నెలకొంది. అనుమతులకు మించి నిర్మాణాలు జరుగుతున్నా వాటిని అడ్డుకునే నాథుడే కరువయ్యాడనే విమర్శలు వినిపిస్తున్నాయి.

అధికారుల తనిఖీలు ఎక్కడ? చర్యలు ఎక్కడ?

భవన నిర్మాణాలపై పర్యవేక్షణ చేయాల్సిన సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారా? అనుమతులకు మించి అంతస్తులు నిర్మిస్తున్న విషయం అధికారుల దృష్టికి వెళ్లలేదా? నిర్మాణాలు పూర్తయ్యే వరకు అధికారులు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధికారుల నుంచి ఒత్తిడి వచ్చినా నిర్మాణాలు మాత్రం ఆగడం లేదనే విమర్శలు స్థానికంగా వినిపిస్తున్నాయి.



ప్రభుత్వ ఆదాయానికి గండి.. పంచాయతీకి నష్టం!

అనుమతులకు మించి నిర్మాణాలు చేపట్టడం వల్ల అదనపు నిర్మాణాలకు సంబంధించి, ప్రభుత్వానికి, గ్రామపంచాయతీకి రావాల్సిన ఫీజులు, పన్నుల ఆదాయంపై ప్రభావం పడే అవకాశం ఉంది. నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేపట్టే వారికి ఒక న్యాయం, అనుమతులను ఉల్లంఘించి అదనపు అంతస్తులు నిర్మించేవారికి మరో న్యాయమా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మల్కాపూర్‌కే పరిమితమా? మండలమంతా ఇదే పరిస్థితా?

మల్కాపూర్‌తో పాటు కొండాపూర్ మండలంలోని పలు గ్రామాల్లోనూ అనుమతులకు మించి భవన నిర్మాణాలు కొనసాగుతున్నాయనే చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి మల్కాపూర్‌తో పాటు మండలవ్యాప్తంగా భవన నిర్మాణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఇప్పటికైనా ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించి ప్రతి భవనానికి సంబంధించిన అనుమతులు, నిర్మాణాల ఎత్తు, నిబంధనల అమలును పరిశీలించాలి. అనుమతులకు మించి నిర్మాణాలు చేపట్టినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే అనుమతుల పేరుతో అదనపు అంతస్తుల నిర్మాణాల పరంపర మరింత పెరిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పేదల పక్షానే ప్రజా ప్రభుత్వం

-పేద ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత

-నూతన చేయూత పెన్షన్లు మంజూరీ ఉత్తర్వులు పంపిణీ

-భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



వాజేడు,నవంబర్18(విజన్ ఆంధ్ర): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం వాజేడు రైతు వేదికలో నిర్వహించిన నూతన చేయూత పెన్షన్ల మంజూరి ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. 460 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరి ఉత్తర్వులను అదేవిధంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ... మారుమూల గిరిజన గ్రామాల్లో నివసించే పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు అండగా నిలుస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందించడం, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. పేదల కష్టాలను, అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రభుత్వం ప్రజలకు భరోసా కల్పిస్తుందని తెలిపారు. వాజేడు వంటి మారుమూల గ్రామాలకు సైతం ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే వెంకట్రావు అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రామ్మోహన్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కృపాకర్, పిఎసిఎస్ చైర్మన్ ఎగ్గడి అంజయ్య, వాజేడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విక్రాంత్, మాజీ జెడ్పిటిసి తల్లడి పుష్పలత, కాంగ్రెస్ నాయకులు కళ్యాణ్, జగన్, చెన్నం ఎల్లయ్య, తల్లడి ఆదినారాయణ, గుద్దేటి వెంకటేశ్వర్లు, సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

పోలీసుల బందోబస్తు

భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు వాజేడు మండల పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వెంకటాపురం సిఐ శ్రీధర్, వాజేడు ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో సివిల్, సీఆర్పీఎఫ్ జవాన్లతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు



నూతన ఆసరా పింఛన్ల ప్రొసీడింగ్స్ పంపిణీ

చిలిపిచేడ్ నవంబర్ 18 విజన్ ఆంధ్ర: మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల పరిధిలోని భద్రియా తండా గ్రామపంచాయతీ లో గ్రామ సర్పంచ్ కున్యానాయక్ ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన వితంతు, వికలాంగుల, ఒంటరి మహిళలకు సంబంధించి గ్రామ పంచాయతీకి గాను 14 మందికి పింఛన్లు మంజూరు కాగా వాటికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు సర్పంచ్ కున్యానాయక్ పంచాయతీ ఆవరణను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మౌనిక గణేష్ మాజీ సర్పంచ్ బుజ్జి బాయ్ వార్డు సభ్యులు రామావత్ దూరి, కదావత్ చాంగున, పంచాయితీ కార్యదర్శి తిరుపతి, లబ్ధిదారులు, తాండ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నాగారం గ్రామంలో నూతన పింఛన్‌దారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ

లింగాల గణపురం నవంబర్ 18 (విజన్ ఆంధ్ర): నాగారం గ్రామంలో నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు బుధవారం ప్రొసీడింగ్ పత్రాలను గ్రామ సర్పంచ్ గోరిగే ఉప్పలమ్మ బిక్షపతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బోట్ల హరీష్, వార్డు మెంబర్ స్థానిక రాములు, మిద్దెపాక నాగేష్, గ్రామ పెద్దలు గోరిగే అనిల్, మిద్దెపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.



వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య




మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 18 విజన్ ఆంధ్ర : వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాల పెంపునకు దోహదపడేలా చేపట్టిన రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పరిధిలో, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్మిస్తున్న రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణ పనులు, మండలంలోని సర్వాయిపేట గ్రామ పంచాయతీలో వి బి జి రామ్ జి పథకం క్రింద చేపడుతున్న పనుల పురోగతిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నీటి పొదుపు, వర్షపు నీటి సంరక్షణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, వర్షపు నీటిని సమర్థవంతంగా సంరక్షించే విధంగా నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మండలంలో వి బి జి రామ్ జి పథకంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను సమర్ధవంతంగా చేపట్టి నిర్ణిత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్, మేట్లు, సర్పంచ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లుట్ల చెరువు మత్తడి మరమ్మతులు, జంగిల్ కటింగ్ పనులు ప్రారంభం

- రూ.20 లక్షల నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే

కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్, రైతులు



లింగాల గణపురం, నవంబర్ 18 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా లింగాల ఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో చెరువు మత్తడి మరమ్మతు పనులతో పాటు చెరువు కట్టపై జంగిల్ కటింగ్ (పిచ్చి చెట్ల తొలగింపు) పనులను బుధవారం గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. చెరువు కట్టపై ఏపుగా పెరిగిన పిచ్చి చెట్లను తొలగించడం ద్వారా పరిసరాలు పరిశుభ్రంగా మారడంతో పాటు రైతులకు కోతుల బెడద తగ్గుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధి, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ పనుల కోసం రూ. 20 లక్షల నిధులు మంజూరు చేసిన స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరికి సర్పంచ్, గ్రామ పాలకవర్గం, రైతుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ అభివృద్ధి పనులు గ్రామానికి, రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఈ కిషోర్ రెడ్డి, నరేందర్, ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, వార్డు సభ్యులు వేల్పుల శోభారాణి, గొరిగే సందీప్, బొజ్జం సునీత ప్రభాకర్, బత్తిని వేణు, కొమ్మరాజుల రేణుక కొమ్మురయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మాచర్ల మహేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నర్సింగ రమేష్, నాయకులు కొయ్యడ రామలింగం తదితరులు పాల్గొన్నారు.

జాఫర్ నగర్ డ్రైనేజీ సమస్య పై అధికారుల నిర్లక్ష్యం

- తక్షణమే స్పందించాలని ఏఐఎంఐఎం డిమాండ్

-మురుగునీటి సహజ ప్రవాహాన్ని మూసివేసిన రియల్టర్లు

-మూడు నెలలుగా ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోని వైనం

-జాయింట్ సర్వే పూర్తయ్యే వరకు 96/1 భూమిపై రాకపోకలు నిలిపివేయాలి



మంచిర్యాల (క్రైమ్ రిపోర్టర్), నవంబర్ 18 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గర్మిళ్ల శివారు జాఫర్ నగర్ (సర్వే నం. 96/1) ప్రజలు ఎదుర్కొంటున్న మురుగునీటి సమస్యపై అధికారులు తక్షణమే స్పందించాలని ఏఐఎంఐఎం (ూ×వీ×వీ) మంచిర్యాల జనరల్ సెక్రటరీ సయ్యద్ ఇబ్బీ అఫ్ఫాన్ డిమాండ్ చేశారు. గత అనేక సంవత్సరాలుగా ఇక్కడి ఇళ్ల నుంచి వచ్చే మురుగు, వర్షపు నీరు సర్వే నం. 405 గుండా సహజసిద్ధంగా ప్రవహిస్తూ రామచెరువులో కలిసేదని స్థానికులు చెబుతున్నారు. అయితే ఇటీవల సర్వే నం. 405లో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు డీటీసీపీ లేఅవుట్ ద్వారా ప్లాట్లు వేసే క్రమంలో.. ఈ సహజ ప్రవాహ మార్గాన్ని మట్టితో పూర్తిగా మూసివేశారని, దీంతో మురుగునీరు నిలిచిపోయి స్థానికులు దుర్వాసన, దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

?ఈ తీవ్రమైన సమస్యపై గత మూడు నెలలుగా జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్‌కు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి స్పందన కరువైందని ఆయన మండిపడ్డారు. అధికారులు కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సహకరిస్తున్నారనే అనుమానాలు ఉన్నాయని, దీనిపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపాలని కోరారు. అదేవిధంగా, సర్వే నం. 96/1 మరియు 405 భూములకు సంబంధించి రెవెన్యూ అధికారులు తక్షణమే జాయింట్ సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సర్వే పూర్తయి హద్దులు, రహదారి హక్కులపై స్పష్టత వచ్చే వరకు.. సర్వే నం. 405 భూ యజమానులు సర్వే నం. 96/1 భూమి మీదుగా రాకపోకలు సాగించకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

?మట్టితో మూసివేసిన పాత కాలువను, వర్షపు నీటి ప్రవాహ మార్గాన్ని వెంటనే పునరుద్ధరించి, ప్రజలకు శాశ్వత డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని సయ్యద్ ఇబ్బీ అఫ్ఫాన్ ప్రధానంగా డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి ప్రజల ప్రాథమిక సమస్యలను అధికారులు విస్మరించడం తగదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, మరియు రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి స్థల పరిశీలన చేపట్టి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో ఈ సమస్య పరిష్కారం కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పోరాటం ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు

తోగర్పల్లిలో అనుమతులు గాలికి..

స్వాతి ప్రమోటర్స్ వెంచర్‌లో అక్రమ భవన నిర్మాణాల దందా!

398పి, 401పి, 404పి సర్వే నంబర్లలో పంచాయతీ అనుమతులు లేకుండానే నిర్మాణాలు పూర్తి!

మాకేం సంబంధం లేదంటున్న అధికారులు.. బాధ్యతల నుంచి తప్పించుకుంటున్నారా?

అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం.. ఉన్నతాధికారుల విచారణకు డిమాండ్!

కొండాపూర్ (విజన్ ఆంధ్ర నవంబర్ 18) కొండాపూర్ మండలంలో అక్రమ నిర్మాణాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. తొగరుపల్లి గ్రామ పరిధిలోని స్వాతి ప్రమోటర్స్ వెంచర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండానే భవన నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసిన వ్యవహారం స్థానికంగా కలకలం రేపుతోంది. సర్వే నంబర్లు 398పి, 401పి, 404పిలలో గ్రామపంచాయతీ నుంచి నిర్మాణ అనుమతులు పొందకుండానే భవనాలు నిర్మించినట్లు తెలుస్తోంది.

నిబంధనలు బేఖాతర్.. అధికారుల పర్యవేక్షణ ఏది?

గ్రామపంచాయతీ పరిధిలో భవన నిర్మాణాలు చేపట్టాలంటే నిబంధనల ప్రకారం ముందస్తుగా సంబంధిత శాఖల నుంచి, గ్రామపంచాయతీ నుంచి అనుమతులు పొందడం తప్పనిసరి. అయితే స్వాతి ప్రమోటర్స్ వెంచర్‌లో నిర్మాణాలు పూర్తయ్యే వరకు అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్నలు ఇప్పుడు ఉత్పన్నమవుతున్నాయి. నిర్మాణాలు జరుగుతున్న సమయంలోనే స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనం వహించడంపై గ్రామస్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

మాకేం సంబంధం లేదంటున్న పంచాయతీ అధికారులు!

ఈ నిర్మాణాల వ్యవహారంపై మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో), మండల పంచాయతీ అధికారి (ఎంపీవో), గ్రామపంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా, ఈ నిర్మాణాలతో తమకు ఎలాంటి సంబంధం లేదని తెలిపినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామపంచాయతీ పరిధిలో నిర్మాణాలు జరుగుతుంటే సంబంధిత అధికారులకు బాధ్యత లేదా? నిర్మాణాలపై పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు తమకు సంబంధం లేదంటూ చేతులు దులుపుకోవడం వెనుక ఆంతర్యమేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

పంచాయతీ ఆదాయానికి గండి.. ఎవరికి లాభం?

నిర్మాణాలకు అవసరమైన అనుమతులు లేకుండా పనులు చేపట్టడం వల్ల గ్రామపంచాయతీకి రావాల్సిన ఫీజులు, ఇతర ఆదాయాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోంది. నిబంధనల ప్రకారం వ్యవహరించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా? లేక వెంచర్ యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారా? అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.

ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందిస్తారా?

స్వాతి ప్రమోటర్స్ వెంచర్‌లోని 398పి, 401పి, 404పి సర్వే నంబర్లలో చేపట్టిన నిర్మాణాలకు సంబంధించి జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? లేక నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టారా? అనుమతులు లేకుంటే నిర్మాణాలు పూర్తయ్యే వరకు అధికారులు ఎందుకు అడ్డుకోలేదు? పంచాయతీ ఆదాయానికి నష్టం జరిగితే బాధ్యత ఎవరిది? అన్న అంశాలపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిర్మాణాల అనుమతులపై విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారుల బాధ్యతను కూడా తేల్చాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

కిష్టారం గ్రామంలో కొనసాగుతున్న గ్రామ శివారు భూముల రీ-సర్వే పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.ఎల్.బి. హరిప్రియ

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం కిష్టారం గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే పనులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీమతి జె.ఎల్.బి. హరిప్రియ పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం భూముల సరిహద్దులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించి, భూ రికార్డులను మరింత కచ్చితత్వంతో నవీకరించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా జడ్చర్ల తహశీల్దార్ శ్రీ నర్సింగ్ రావుతో కలిసి గ్రామ శివారు (ఎఱశ్రీశ్రీఘస్రవ దీశీబఅఎ-ఖతీఎ) కొలతల ప్రక్రియను పరిశీలించారు.

రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మండల సర్వేయర్ మరియు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సమక్షంలో జరుగుతున్న సర్వే పనులను ఆమె స్వయంగా పరిశీలించారు. నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం సర్వే నిర్వహిస్తున్న తీరును సమీక్షించి, భౌతిక కొలతలు, సరిహద్దుల నిర్ధారణ ప్రక్రియను



పరిశీలించారు. సర్వే పనుల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితత్వంతో నిర్వహించాలని సిబ్బందికి తగిన సూచనలు చేశారు.

ఈ సందర్భంగా స్థానిక రైతులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి సర్వే ప్రక్రియపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణలో ఎదురవుతున్న సమస్యలు, సందేహాలను అడిగి తెలుసుకుని, శాస్త్రీయ పద్ధతిలో చేపడుతున్న రీ-సర్వే ద్వారా భూముల సరిహద్దులపై స్పష్టత ఏర్పడటంతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గుతాయని, ప్రభుత్వ భూ రికార్డులు మరింత విశ్వసనీయంగా మారుతాయని వివరించారు.

సర్వే బృందాలు అన్ని రకాల భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన భూ వివరాలను సేకరించాలని, సర్వే విధానంపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని, వారి సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో పారదర్శకత, కచ్చితత్వం పాటిస్తూ ప్రజల భాగస్వామ్యంతో సర్వే పనులను చేపట్టాలని స్పష్టం చేశారు.

రీ-సర్వే కార్యక్రమాన్ని విజయవంతంగా, నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు రైతులు, గ్రామ ప్రజలు రెవెన్యూ మరియు సర్వే శాఖ అధికారులకు పూర్తి సహకారం అందించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీమతి జె.ఎల్.బి. హరిప్రియ విజ్ఞప్తి చేశారు.

క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో రోడ్ సివిక్ సెన్స్ పై అవగాహన కార్యక్రమం

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్, 18 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ మండలంలోని క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో బీటెక్ పాలిటెక్నిక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులతో పాటు క్షత్రియ స్కూల్ మరియు ఐఐటి అకాడమీ విద్యార్థుల షకోసం రోడ్డు సివిక్ సెన్స్ అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి హైదరాబాద్ రోడ్ వారియర్ గా ప్రసిద్ధి చెందిన శ్రీ అరు ణ్ పాతుల ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలు రహదారిపై పాటించాల్సిన క్రమశిక్షణ బాధ్యతలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ శ్రీ అల్జాపూర్ పరీక్షిత్ మరియు అల్జాపూర్ అక్షయ గారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని విద్యార్థులు చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కటకం శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.



ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కారులో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని ట్రాఫిక్ సిగ్నల్స్ ను గౌరవించాలని డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ను దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు నిబంధనల ను ప్రతి ఒక్కరు కచ్చితంగా పాటించాలని తెలిపారు. మైనర్ డ్రైవింగ్ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తల్లిదండ్రులు కూడా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు.

రోడ్డు భద్రతపై విద్యార్థులు తమ కుటుంబాల సభ్యులకు స్నేహితులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు.

ముఖ్యఅతిథి శ్రీ అరుణ్ బాతుల మాట్లాడుతూ విద్యార్థుల ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన ముఖ్యమైన రహదారి భద్రత నియమాలను వివరించారు. రోడ్డు ప్రమాదాల గల కారణాలు రహదారి నిర్వచనం రహదారులపై వాహనాలు ప్రయాణించేందుకు కేటాయించిన మార్గాల ప్రాముఖ్యత ఒకే వరసలో వాహనాలను నడిపే క్రమశిక్షణ మైనర్లు వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహన నడుపు పోవడం వల్ల ఎదురయ్యే చట్టపరమైన పరిణామాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అల్జాపూర్ అక్షయ్ అల్జాపూర్ పరీక్షిత్ ప్రిన్సిపల్ డాక్టర్ కే శ్రీనివాస్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి లక్ష్మి ఐఐటి అకాడమీ ప్రిన్సిపల్ శ్రీమతి పార్వతి రెడ్డి ఆర్మూర్ ట్రాఫిక్ పోలీస్ అధికారులు క్షత్రియ స్కూల్ విద్యార్థులు ఐఐటి అకాడమీ విద్యార్థులు బీటెక్ మరియు పాలిటెక్నిక్ విద్యార్థులు కల్చర్ కమిటీ శసభ్యులు సోషల్ మీడియా ఇన్ఫ్లూన్సర్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అంటే నే అభివృద్ధికి మారుపేరు

నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ పత్రాలను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందించిన ఆడే గజేందర్

విజన్ ఆంధ్ర,ఆదిలాబాద్ డెస్క్ నవంబర్ 18 : కాంగ్రెస్ అంటేనే అభివృద్ధికి చిరునామా అని బోథ్ నియోజవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు ఈ సందర్భంగా గజేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయి అని ఈ రోజు బోథ్ మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్లలో భాగంగా గీత కార్మికుడు గంగారం గారి ఇంటికి వెళ్లి పెన్షన్ మంజూరు పత్రాన్ని అదేవిధంగా నూతనంగా పెన్షన్ మంజూరైన వితంతువు మహిళ ఇంటికి వెళ్లి ఆమెకు కూడా పెన్షన్ మంజూరు పత్రాన్ని అందజేయడం జరిగింది అని తెలిపారు అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయి అని అన్నారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. గత ఎన్నో సంవత్సరాలుగా పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ మంజూరు కాలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో తమకు పెన్షన్లు మంజూరు కావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. తమకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, బోథ్ మండల పార్టీ అధ్యక్షుడు మెరుగు భోజన్న, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కుర్మే మహేందర్, జిల్లా ఉపసర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు సుద్దుల అరుణ్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ అబ్రార్, మాజీ రాష్ట్ర నెట్‌క్యాప్ డైరెక్టర్ చిలుకూరి భూమయ్య, మాజీ బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ త్రిత్రే నారాయణ్ సింగ్, వార్డు సభ్యులు పద్మారావు, వార్డు సభ్యులు సోహెల్, చందు,యండి సద్దాం,మౌలానా,వంశీ,శరత్ తదితరులు పాల్గొన్నారు

వెంకటాపురం మండలంలో 501 మందికి పెన్షన్లు,
స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- -లబ్ధిదారులకు స్వయంగా అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

వెంకటాపురం నవంబర్ 18 (విజన్ ఆంధ్ర) ములుగు జిల్లా,వెంకటాపురం మండలం పాత్రాపురం గ్రామపంచాయతీ పరిధిలోని బుధవారం రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్లు, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మండలంలోని 501 మంది లబ్ధిదారులకు మంజూరైన పెన్షన్లు, స్మార్ట్ రేషన్ కార్డులను ఆయన చేతుల మీదుగా అందజేశారు.2026 -27 సంవత్సరం కు స్వయంసహాయక సంఘాల కు బ్యాంకు లింకేజి ద్వారా 347 సంఘాలకు రుణాల పంపిణీ చేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం



పేదల పక్షాన నిలుస్తూ సంక్షేమం ,అభివృద్ధి రెండు కళ్లు గా భావించి ముందుకు.సాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిడెం మోహన్ రావు, మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, మన్యం సునీల్, శ్రీరాముల రమేష్,డ్రరవి,సర్పంచ్ లు, వార్డు మెంబర్ లు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు ఘన సన్మానం

చిలిపిచేడ్, నవంబర్ 18 (విజన్ ఆంధ్ర): మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండలం నుండి నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన ఫైజాబాద్ గ్రామానికి చెందిన సూర్యాపేట శ్రీనివాస్ రెడ్డికి గ్రామంలో పార్టీలకతీతంగా గ్రామ పాలకవర్గం ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామస్థులు శ్రీనివాస్ రెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డికి మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా అవకాశం దక్కడం గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. శ్రీనివాస్ రెడ్డి ఎన్నికతో గ్రామానికి మరింత గుర్తింపు లభించిందని హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందించాలని కోరారు. సన్మానం చేసి అభినందనలు తెలిపిన గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామస్థులకు శ్రీనివాస్



రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాములు, ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు కుమార్, ప్రసాద్, బుడ్డు, ఎంసీ విట్టల్, శశికాంత్, నాగేష్, గోపాల్ రావు, యాదేశ్, సుధాకర్, రవి, సత్యగౌడ్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరువ చూపాలి...

- ప్రకటనలతో సరిపెట్టకుండా ప్రణాళికలను అమలుచేయాలి...
-టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్రప్రదానకార్యదర్శి రాంనారాయణ...

మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 18(విజన్ ఆంధ్ర) : మహబూబాబాద్ వర్కింగ్ జర్నలిస్ట్ లు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవచూపాలని.., నాన్చివేత వైఖరి అవలంబించకుండా త్వరితగతిన జర్నలిస్ట్ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్రప్రధానకార్యదర్శి రాంనారాయణ అన్నారు. మహబూబాబాద్ లో బుధవారం ఆయన మాట్లాడుతూ... జర్నలిస్ట్ ల సమస్యలను పరిష్కరించాలని ఇటీవలే యూనియన్ రాష్ట్ర నాయకత్వం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ప్రత్యేకంగా కలవడం జరిగిందన్నారు. జర్నలిస్ట్ ల చిరకాలవాంచగా ఉన్న ఇంటిస్థలాల సమస్యను పరిష్కరించాలని గట్టిగా అడగడం జరిగిందని రాంనారాయణ అన్నారు.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలను అందించేందుకు చర్యలు చేపట్టినట్లు., త్వరలోనే అక్కడ పూర్తి చేసి వెంటనే అన్ని జిల్లాలోనూ ఈ..సమస్యను పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేసారని రాంనారాయణ తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో



ఇటీవల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు చేసిన సానుకూల ప్రకటనపై తమ సంఘ కార్యవర్గ సమావేశం కృతజ్ఞతలు తెలపడంతో పాటు ఈ ప్రక్రియను వేగవంతం చేసి జర్నలిస్ట్ లలో నెలకొన్న ఆందోళనకు తెరదించాలని

కోరినట్లు తెలిపారు. అలాగే మరో ప్రధాన సమస్య అయిన ఆరోగ్య పథకాన్ని అమలు చేసి, జర్నలిస్టులు, వారి కుటుంబసభ్యుల ప్రాణాలకు ప్రభుత్వం భద్రత కల్పించాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాంనారాయణ డిమాండ్ చేశారు.

మహబూబాబాద్ జిల్లా శాఖ సేవలు భేష్....

జర్నలిస్ట్ లకు., వారి కుటుంబసభ్యులకు ఏ..ఆపదవచ్చిన మహబూబాబాద్ జిల్లా టియుడబ్ల్యూజే (ఐజేయు) యూనిట్ స్పందించే తీరు అత్యంత అభినందనీయమని., రాష్ట్రంలోని అందరికీ ఆదర్శనీయమని రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాంనారాయణ ప్రశంసించారు. టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాస్ ను ఈ..అంశంలో ప్రత్యేకంగా అభినందించాలని.., ఎంతోమంది జర్నలిస్ట్ లకు వారి నాయకత్వంలో సహాయం అందిందని.., ఇటీవల కూడా ఓ.. జర్నలిస్ట్ కుటుంబం ఇబ్బందుల్లో ఉంటే రూ.65వేలు అందజేసారని ప్రశంసించారు. రానున్న రోజుల్లోనూ ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను మహబూబాబాద్ జిల్లా యూనిట్ నిర్వహించాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాంనారాయణ ప్రోత్సహించారు. డిసెంబర్ నెలలో టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా తృతీయ మహాసభ జరుగుతుందని రాంనారాయణ ప్రకటించారు. ఈ..కార్యక్రమంలో రాష్ట్రఉపాధ్యక్షుడు గాడిపల్లి మధు., ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు దూలం శ్రీనివాస్., రాష్ట్రకౌన్సిల్ సభ్యులు వేణు, గందసిరి రవి., టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్., జిల్లాప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి., జిల్లా కోశాధికారి వెంకటరమణ., ఉపాధ్యక్షుడు ఉమ్మగాని మధు., ఎలక్ట్రానిక్ మీడియా జిల్లాప్రదానకార్యదర్శి రంగాచౌదరి., ఖమ్మం పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

నూతన పీఏసీఎస్ మంజూరు పై రైతుల హర్షం

చిలిపిచేడ్, నవంబర్ 18 (విజన్ ఆంధ్ర): నర్సాపూర్ నియోజకవర్గ రైతులకు సహకార సేవలను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి ప్రత్యేక చొరవతో నాలుగు ప్రాంతాల్లో నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) ఏర్పాటుకు ప్రభుత్వం అధికారికంగా ప్రకటన విడుదల చేసింది.

శివ్వంపేట మండలంలోని గోమారం, కొల్చారం మండలంలోని యనగండ్ల గ్రామాలతోపాటు నూతనంగా ఏర్పాటైన మాసాయిపేట, చిలిపిచేడ్ మండలాలకు ఈ సంఘాలు మంజూరయ్యాయి. దీంతో ఆయా ప్రాంతాల రైతులకు వ్యవసాయ రుణాలు, ఎరువులు, విత్తనాలు తదితర సేవలు స్థానికంగానే అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటివరకు సహకార సేవల కోసం ఇతర ప్రాంతాలపై ఆధారపడాల్సిన రైతులకు ఈ నిర్ణయం ప్రయోజనకరంగా మారనుంది. నియోజకవర్గ అభివృద్ధి, రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఆవుల రాజిరెడ్డి చేసిన ప్రయత్నాలకు ఈ నిర్ణయం గుర్తింపుగా నిలుస్తుందని స్థానికులు పేర్కొంటున్నారు. నూతన పీఏసీఎస్‌ల ఏర్పాటుతో వ్యవసాయ రంగానికి మరింత ఊతం లభించడంతోపాటు రైతులకు సంస్థాగత రుణాలు, వ్యవసాయ అవసరాలకు సంబంధించిన సేవలు సులభతరం కానున్నాయి. ప్రభుత్వ నిర్ణయంపై ఆయా ప్రాంతాల రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆవుల రాజిరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

ఇందిరమ్మ కుటుంబ బీమా అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

- ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులో ప్రత్యేక నమోదు కేంద్రాలు

- రూ.2 లక్షల జీవిత బీమా రూ.5 లక్షలకు పెంపు

మహబూబ్ నగర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పథకం అమలుపై సమీక్షించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి మహబూబ్ నగర్ జిల్లా నుండి కలెక్టర్ ఖుష్బూ గుప్తా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయతీతో పాటు అన్ని మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం వివిధ వర్గాలకు అమలవుతున్న బీమా పథకాలను ఇందిరమ్మ కుటుంబ బీమా పరిధిలోకి తీసుకురానున్నట్లు తెలిపారు. నేతన్నలు, గౌడులు, కార్మికులు, మత్స్యకారులకు ప్రస్తుతం అందిస్తున్న రూ.2 లక్షల జీవిత బీమాను ఇందిరమ్మ బీమా పరిధిలోకి తీసుకురావడం ద్వారా రూ.5 లక్షలకు పెంచనున్నట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా భద్రత కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి అర్హ కుటుంబంలోని సభ్యులందరూ పథకంలో నమోదు చేసుకునేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు అన్ని ప్రచార మాధ్యమాలను వినియోగించాలని సూచించారు. పథకం మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ నమోదు ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. దాదాపు నెల రోజుల పాటు కొనసాగనున్న నమోదు ప్రక్రియకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, ఇందుకోసం ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి మధుసూదన్ నాయక్, జెడ్ . పి.సి.ఈ.ఓ, ఇంచార్జి డి.పి.ఓ వెంకట్ రెడ్డి, డి.ఆర్.డి.ఓ నరసింహులు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

చౌటకూర్‌లో రోడ్డు ప్రమాదం.. చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



చౌటకూర్ నవంబర్ 18 (విజన్ ఆంధ్ర):- రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయవడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చౌటకూర్ మండలం పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. చౌటకూర్ మండలం సర్దాపూర్ గ్రామ సమీపంలోని సంగారెడ్డి--నాందేడ్--అకోలా 161 జాతీయ రహదారిపై ఉన్న ఫ్లైఓవర్ వంతెనపై ఈ నెల 13న రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సర్దాపూర్ గ్రామానికి చెందిన వంజరి మల్లేశం, కోర్పోలు గ్రామానికి చెందిన మన్నె నరేష్ మోటార్ బైక్‌పై జోగిపేటకు వెళు న్నారు. ఈ క్రమంలో వారి ముందు వెళ్తున్న గుర్తుతెలియని వాహనాన్ని ఢీకొనడంతో ఇద్దరూ బైక్‌పై నుంచి కిందపడిపోయి గాయపడ్డారు. ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కాగా, తీవ్రంగా గాయపడిన మల్లేశం చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనతో మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామంలో విషాదం నెలకొంది.

సీఎం సభకు ప్రజలు భారీగా తరలిరావాలి

- నీలం మధు ముదిరాజ్

- సభా స్థలాన్ని పరిశీలించిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి



సంగారెడ్డి డిస్క్ నవంబర్ 18 (విజన్ ఆంధ్ర):- సిద్దిపేటలో గురువారం నిర్వహించనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభకు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన సిద్దిపేటలో ముఖ్యమంత్రి సభ నిర్వహించనున్న ప్రాంగణాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, స్థానిక ఇన్‌చార్జి పూజల హరికృష్ణతో కలిసి పరిశీలించారు. సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో సభా ప్రాంగణంలో చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత నాయకులతో చర్చించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అధికారులు చేపడుతున్న ఏర్పాట్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వినేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. సభకు వచ్చే ప్రతి ఒక్కరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూడాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సభ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

వెండికోల్ గ్రామంలో హెచ్ఎండీఏ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

- రూ. 6 కోట్ల నిధులతో రోడ్డు అభివృద్ధి పనులకు శ్రీకారం: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోడపట్ల గణేష్ ముదిరాజ్



చౌటకూర్, నవంబర్ 18 (విజన్ ఆంధ్ర): సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని వెండికోల్ గ్రామంలో రోడ్డు అభివృద్ధి పనులకు బుధవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. సుమారు రూ. 6 కోట్ల నిధులతో చేపట్టనున్న హెచ్ఎండీఏ (నవీణూా) రోడ్డు నిర్మాణ పనులకు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దల సమక్షంలో భూమిపూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంతో గ్రామంలో రహదారి అభివృద్ధికి మరో ముందడుగు పడిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చౌటకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోడపట్ల గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. రూ. 6 కోట్ల నిధులతో చేపట్టనున్న ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయితే ప్రజలకు రాకపోకల్లో ఎంతో సౌకర్యం కలుగుతుందని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, త్వరితగతిన పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అభివృద్ధి పనుల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, రామ్మోహన్, మాజీ ఎంపీపీ సుభాష్ రెడ్డి, వెండికోల్ సర్పంచ్ మల్లారెడ్డి, శివంపేట సర్పంచ్ సంధ్యారాణి మల్లికార్జున్, లింగంపల్లి సర్పంచ్ రాజు, ఉప్పరిగూడెం సర్పంచ్ మల్లేశం, సంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు నందికంటి రామచంద్రారెడ్డి, పోసానిపల్లి సర్పంచ్ రేఖ బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఆంజనేయులు, తవద్దానపల్లి ఉపసర్పంచ్ మౌలానా, సుల్తాన్‌పూర్ మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేశం, ప్రేమసాగర్, పత్తి రాములు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



మండల కేంద్రంలో టిఏజిఎస్ మహాసభ పోస్టర్లు ఆవిష్కరణ

- టిఏజిఎస్ నాయకులు

గాదిగూడ,నవంబర్ 18(విజన్ ఆంధ్ర):మండల కేంద్రంలోని కొమరం భీం చౌరస్తా వద్ద టిఏజిఎస్ మహాసభ పోస్టర్లను బుధవారం జిల్లా మండల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ నిరుద్యోగ యువతకు న్యాయం జరిగేలా జీవో నెం .3ను పునరుద్ధరించాలని,ఆదివాసీ ప్రాంతాలపై ప్రభావం చూపుతున్న టైగర్ జోన్ జీవో నెం.49ను శాశ్వతంగా రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివాసీల హక్కులు,చట్టాలు,సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:

టిఏజిఎస్ గాదిగూడ మండల అధ్యక్షుడు కుర్వెంగ సురేష్, టిఏజిఎస్ గాదిగూడ మండల ఉపాధ్యక్షుడు కొడప గజానంద్,టిఏఎస్ గాదిగూడ మండల అధ్యక్షుడు కుమ్రా జగన్,టిఏజిఎస్ గాదిగూడ మండల ప్రధాన కార్యదర్శి చాహకటి మహేశ్,టిఏజిఎస్ మండల నాయకులు మెస్రం షేకూ,టిఏజిఎస్ నాయకులు హీరేకుంర దేవ్‌రావ్,రాజ్ గోండు సేవా సమితి గాదిగూడ మండల ప్రధాన కార్యదర్శి గెడాం షెడము, తదితరులు పాల్గొన్నారు.

మధుమేహంతో అవయవాలకు నిశ్శబ్ద ముప్పు..

తిమ్మిర్లు, పాదాల పుండ్లను నిర్లక్ష్యం చేయొద్దు!

చేతులు, కాళ్లలో తిమ్మిర్లు.. పాదాల్లో మంట, పుండ్లు కనిపిస్తే అప్రమత్తం కావాలి

- డా. జి. హరిచరణ్



హైదరాబాద్: నవంబర్ 18; మధుమేహం అంటే కేవలం రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడమే కాదని, దీర్ఘకాలం పాటు రక్తంలో చక్కెర నియంత్రణలో లేకపోతే శరీరంలోని కీలక అవయవాల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అపోలో హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్, లిపిడాలజిస్ట్ డా. జి. హరిచరణ్ తెలిపారు. ముఖ్యంగా గుండె, మూత్రపిండాలు, కళ్ళు, నరాలు, రక్తనాళాలు మధుమేహం కారణంగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. మధుమేహ బాధితుల్లో చేతులు, కాళ్లలో తిమ్మిర్లు, మంట, జలదరింపు, పాదాలు మొద్దుబారడం, రాత్రివేళ నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వాటిని నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. వీటిని డయాబెటిక్ న్యూరోపతి (నరాల సమస్యలు)గా పరిగణించాలని పేర్కొన్నారు. వయస్సు పెరగడం వల్ల వచ్చే సాధారణ సమస్యలుగా భావించి వైద్య పరీక్షలను వాయిదా వేయడం సరికాదన్నారు. అలాగే మధుమేహం కారణంగా నరాలు దెబ్బతినడం, పాదాలకు రక్తప్రసరణ తగ్గడం వల్ల చిన్న గాయాలు సైతం తీవ్రమైన పుండ్లుగా మారే అవకాశం ఉందని తెలిపారు. సరైన సమయంలో చికిత్స అందకపోతే ఇన్ఫెక్షన్లు, గ్యాంగ్రీన్ వంటి సమస్యలు ఏర్పడి, కొన్ని సందర్భాల్లో కాలు తొలగించాల్సిన పరిస్థితి కూడా రావచ్చని హెచ్చరించారు.

మధుమేహ బాధితులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

ప్రతిరోజూ పాదాలను పరిశీలించుకోవాలి. చెప్పులు లేకుండా నడవకూడదు. రక్తంలో చక్కెర స్థాయిలు, రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవాలి. వైద్యుల సూచన మేరకు క్రమం తప్పకుండా హెచ్‌బీఏ1సీ (ఎహెచ్1ఎ) పరీక్ష చేయించుకోవాలి. కళ్ళు, మూత్రపిండాలు, నరాలు, పాదాలకు సంబంధించిన పరీక్షలను నిర్దిష్ట వ్యవధిలో చేయించుకోవాలి. సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడుతూ, తగిన వ్యాయామం చేయాలని సూచించారు. పాదాల్లో గాయం, వాపు, ఎరుపు, చీము లేదా చర్మం నల్లగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. నొప్పి లేకపోయినా పాదాలపై ఏర్పడిన గాయాలను నిర్లక్ష్యం చేయకూడదని స్పష్టం చేశారు. మధుమేహాన్ని ముందుగానే గుర్తించి, సరైన వైద్య చికిత్సతో పాటు జీవనశైలిలో తగిన మార్పులు చేసుకుంటూ చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకుంటే కీలక అవయవాల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని డా. హరిచరణ్ పేర్కొన్నారు. మధుమేహంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో జైలు శిక్షలు.. భారీ జరిమానాలు

- మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులపై చర్యలు!

- హెల్మెట్ లేకుంటే జరిమానా తప్పదు!

- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్



మెదక్, నవంబర్ 18:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి)

రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనదారుల ప్రాణ రక్షణే లక్ష్యంగా జిల్లాలో ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇచ్చినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

జిల్లా వ్యాప్తంగా 2026 జనవరి నుంచి ఇప్పటివరకు మైనర్లు వాహనాలు నడిపిన ఘటనల్లో 87 కేసులు నమోదు చేసి రూ. 42,500 జరిమానా విధించినట్లు వెల్లడించారు. అదేవిధంగా హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన వారిపై 92,639 చలాన్లు నమోదు చేసి రూ. 1,61,88,800 జరిమానా విధించినట్లు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక నిఘా....

మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి న్యాయస్థానం 10 రోజుల జైలు శిక్షతో పాటు రూ. 1,000 జరిమానా విధించినట్లు వెల్లడించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వారిపై కోర్టుల ద్వారా జైలు శిక్షలు, జరిమానాలు విధించే అవకాశం ఉందని, ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు.

ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చన్నారు.

జరిమానాలు విధించడం పోలీసుల లక్ష్యం కాదని, రోడ్డు ప్రమాదాలను తగ్గించి విలువైన ప్రాణాలను కాపాడటమే పోలీసుల ప్రధాన ఉద్దేశమని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు దరఖాస్తుల పరిశీలనను గడువులోగా పూర్తి చేస్తాం

- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్‌నగర్ : మహబూబ్ నగర్ ,రంగారెడ్డి,హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు కోసం అందిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. బుధవారం న్యూఢిల్లీ నుంచి భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ భాను ప్రకాశ్ యేటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారుల(ఈఆర్ఓలు)తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితా పునఃరూపకల్పన (డి నోవో) ప్రక్రియలో భాగంగా చేపడుతున్న చర్యలను వివరించారు. సమావేశంలో డిప్యూటీ ఎన్నికల కమిషనర్ భాను ప్రకాశ్ యేటురు మాట్లాడుతూ పట్టభద్రుల ఓటరు నమోదుకు సంబంధించి భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలు, ఆదేశాలను కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా రూపకల్పనలో పారదర్శకత, కచ్చితత్వం పాటిస్తూ, ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, జిల్లాలో ఫారం-18 దరఖాస్తుల స్థితిగతులు, పరిశీలన పురోగతిని డిప్యూటీ ఎన్నికల కమిషనర్‌కు వివరించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదుకు అందిన దరఖాస్తులను ఎన్నికల సంఘం నియమ నిబంధనల అనుసారంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో పేర్ల నమోదు కోసం ఇప్పటివరకు మొత్తం 45,477 దరఖాస్తులు అందినట్లు అధికారులు వెల్లడించారు. గతంలో వచ్చిన దరఖాస్తులతో పోలిస్తే ఈసారి సుమారు 10 వేల దరఖాస్తులు అదనంగా వచ్చినట్లు తెలిపారు.

వీటిలో సుమారు 1,600 దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ కోసం పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా మరో రెండు రోజుల్లోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తూ, దరఖాస్తుల పరిశీలనలో నాణ్యతతో పాటు నిర్ణీత సమయంలో పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ ఈ నెల 20వ తేదీలోగా పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్.డి.ఓ నవీన్, ఎన్నికల డి . టి జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో టౌన్ ప్లానర్ అధికారి నిర్లక్ష్యం

- బాధితుడిని రోజంతా తిప్పించి చివరకు మొండిచేయి!
- ప్లాట్ ఆక్రమణపై ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారి
- రెండు మున్సిపాలిటీల బాధ్యతతో ఎక్కడా పని చేయడం లేదని ప్రజల ఆరోపణ



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 18,విజన్ ఆంధ్ర:

అచ్చంపేట మున్సిపాలిటీలో టౌన్ ప్లానర్ నిర్లక్ష్య ధోరణి బాధితులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ప్లాట్ ఆక్రమణకు గురైన బాధితుడు ఫిర్యాదు చేసి రెండు రోజులు గడిచినా అధికారులు స్పందించకపోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కమిషనర్ ఆదేశించినా టౌన్ ప్లానర్ పట్టించుకోకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

అసలేం జరిగింది?

అచ్చంపేట పట్టణానికి చెందిన హబీబ్‌కు చెందిన ప్లాట్‌ను అదే పట్టణానికి చెందిన పూల వ్యాపారి జహంగీర్ ఆక్రమించి చుట్టూ ఫినిషింగ్ వేశాడని బాధితుడు ఆరోపిస్తున్నాడు. తన ప్లాట్‌ను ఆక్రమించారని, వెంటనే చర్యలు తీసుకుని తన ప్లాట్‌ను కాపాడాలని హబీబ్ ఈ నెల 16వ తేదీన మున్సిపల్ కమిషనర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు.

ఫిర్యాదును స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ వెంటనే టౌన్ ప్లానింగ్ అధికారికి సమాచారం అందించి, ప్లాట్‌ను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కానీ కమిషనర్ ఆదేశాలు ఇచ్చినా టౌన్ ప్లానర్ అధికారి మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదుదారుడు, మరికొంత మంది ఆరోపిస్తున్నారు.

18వ తేదీన రోజంతా తిప్పించి...

ఫిర్యాదు చేసి రెండు రోజులు గడిచినా ఎలాంటి చర్యలు లేకపోవడంతో హబీబ్ 18వ తేదీన మళ్లీ మున్సిపల్ కార్యాలయానికి వెళ్లాడు. ఆ రోజు అధికారులు అతన్ని మున్సిపల్ కార్యాలయంలో చాలాసేపు కూర్చోబెట్టారు. చివరకు సాయంత్రం “ప్లాట్ దగ్గరికి వెళ్లి ఉండండి, అధికారులు వస్తారు” అని చెప్పి పంపించారు.

బాధితుడు ప్లాట్ దగ్గర సాయంత్రం దాదాపు 7 గంటల వరకు ఎదురుచూశాడు. అయినా అధికారులు ఎవరూ రాలేదు. విసిగిపోయి అధికారులకు ఫోన్ చేసి అడిగితే “చాలా లేట్ అయింది, ఉదయం వచ్చి పరిశీలిస్తాం” అని చెప్పారని బాధితుడు తెలిపాడు. దీంతో బాధితుడు తీవ్ర నిరాశకు గురయ్యాడు. ఫిర్యాదు చేసినా న్యాయం జరగకపోవడం, అధికారులు ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఆవేదన వ్యక్తం చేశాడు.

రెండు మున్సిపాలిటీల బాధ్యత – ఎక్కడా సక్రమంగా పని లేదు!

ఈ మున్సిపాలిటీలో టౌన్ ప్లానర్‌గా పనిచేస్తున్న అధికారికి మళ్లీ కల్వకుర్తి మున్సిపాలిటీలో కూడా టౌన్ ప్లానింగ్ అధికారిగా అదనపు బాధ్యతలు ఇవ్వడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని అచ్చంపేట, కల్వకుర్తి పట్టణాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒకే అధికారికి రెండు మున్సిపాలిటీల బాధ్యతలు అప్పగించడంతో ఎక్కడా సరిగ్గా పని చేయలేకపోతున్నాడని, దీంతో రెండు పట్టణాల్లోనూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు వాపోతున్నారు.

“ఒక మున్సిపాలిటీకే సరిగ్గా సమయం కేటాయించలేని అధికారికి రెండు మున్సిపాలిటీల బాధ్యతలు ఇస్తే ఎలా? ప్రజలు ఫిర్యాదులతో వస్తే పట్టించుకునే వారే లేరు. కార్యాలయంలో కూడా అందుబాటులో ఉండటం లేదు” అని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.

జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలి – ప్రజల డిమాండ్

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఏదో ఒక మున్సిపాలిటీకి మాత్రమే టౌన్ ప్లానర్‌గా బాధ్యతలు అప్పగించి, చేస్తున్న పనిని శ్రద్ధగా చేసే విధంగా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. ఒక మున్సిపాలిటీలోనైనా సరిగ్గా పనిచేసే విధంగా ఆ అధికారికి జిల్లా అధికారులు ఆదేశాలు ఇవ్వాలని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉండాలని, వచ్చిన ప్రజలను, బాధితులను నిర్లక్ష్యంగా చూడకుండా వెంటనే స్పందించే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఫిర్యాదు చేసిన హబీబ్‌కు మున్సిపల్ అధికారులు న్యాయం చేస్తారా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది. ఒకవేళ ఇలాగే నిర్లక్ష్యం కొనసాగితే బాధితుడు ఉన్నతాధికారులను ఆశ్రయించక తప్పదని స్థానికులు చెబుతున్నారు.

యూనిఫాం వెనుక ఉన్న మనసును గెలిచిన శిక్షణ - పోలీసులకు 'మైండ్ పవర్' అస్త్రం!

ఒత్తిడి, ఆందోళన, వ్యసనం, ఆత్మహత్య ఆలోచనలను జయించేలా 3 రోజుల సైకాలజీ వర్క్‌షాప్
- ఆర్‌బీవీఆర్ఆర్ అకాడమీలో 65 మంది పోలీసులకు ప్రత్యేక శిక్షణ
- డీజీపీ దార్శనికతకు సర్వత్రా ప్రశంసలు



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,నవంబర్ 18,విజన్ ఆంధ్ర:

పోలీసు అంటే కేవలం యూనిఫాం కాదు, లాఠీ కాదు, తుపాకీ కాదు. ఆ యూనిఫాం వెనుక కూడా ఒక మనసు ఉంటుంది, ఒక కుటుంబం ఉంటుంది, ఒక భావోద్వేగం ఉంటుంది. రోజూ నేరాలు, హత్యలు, రోడ్డు ప్రమాదాలు, కుటుంబ కలహాలు, రాజకీయ ఒత్తిళ్లు, రాత్రింబవళ్లు డ్యూటీలు చూస్తూ పోలీసులు ఎంత మానసిక ఒత్తిడికి గురవుతున్నారో ఎవరికీ తెలియదు. అలాంటి పోలీసుల మనసును కాపాడేందుకు, వారికి మానసిక బలాన్ని ఇచ్చేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ఒక చారిత్రక అడుగు వేసింది.

ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ ఆధ్వర్యంలో నవంబర్ 16 నుంచి 18 వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక మనోవిజ్ఞాన శిక్షణా కార్యక్రమం బుధవారం విజయవంతంగా ముగిసింది. కానిస్టేబుల్ నుంచి సబ్-ఇన్‌స్పెక్టర్ స్థాయి వరకు 65 మంది పోలీసు సిబ్బంది ఈ శిక్షణలో పాల్గొని తమ మనసును మరింత బలంగా మార్చుకున్నారు.

డీజీపీ దార్శనిక నిర్ణయం – పోలీసు సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యం

తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ దార్శనికత, పోలీసు సిబ్బంది సంక్షేమానికి ఇస్తున్న ప్రాధాన్యతకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ మార్గదర్శకత్వంలో ఈ శిక్షణ ఎంతో ప్రణాళికాబద్ధంగా జరిగింది.

“పోలీసు శారీరకంగా దృఢంగా ఉంటే సరిపోదు, మానసికంగా కూడా దృఢంగా ఉండాలి. ప్రజలను కాపాడే వ్యక్తి ముందు తన మనసును కాపాడుకోవాలి. అప్పుడే అతను ప్రజలకు న్యాయం చేయగలడు” అనే ఆలోచనతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజా భద్రత వంటి బాధ్యతల నిర్వహణలో పోలీసు సిబ్బంది ఎదుర్కొనే తీవ్రమైన పని ఒత్తిడి, మానసిక సంఘర్షణలు, భావోద్వేగ సవాళ్లను సమర్థవంతంగా అధిగమించేలా వారికి ఆచరణాత్మక మానసిక మెళకువలను అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.

రిటైర్డ్ ఐపీఎస్ నుంచి సైకాలజిస్టుల వరకు – ప్రముఖ నిపుణుల శిక్షణ

ఈ శిక్షణకు హైదరాబాద్ గచ్చిబౌలికి చెందిన క్రాంతి సైకలాజికల్ కౌన్సెలింగ్ సెంటర్‌కు చెందిన నలుగురు నిపుణులు వచ్చారు. వారిలో డైరెక్టర్, రిటైర్డ్ ఐపీఎస్, క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం. కాంతారావుతో పాటు కౌన్సెలింగ్ సైకాలజిస్టులు డాక్టర్ సురేష్ కె. వల్లూరి, కె. కృష్ణయ్య, డాక్టర్ పి. చైతన్య లక్ష్మి పాల్గొన్నారు.

పోలీసు ఉద్యోగం చేసిన అనుభవం ఉన్న డాక్టర్ కాంతారావు చెప్పిన ప్రతి మాట పోలీసులకు ఎంతో దగ్గరగా అనిపించింది. “మేము కూడా మీలాగే డ్యూటీ చేశాం, మీ బాధ మాకు తెలుసు” అని ఆయన చెప్పడంతో శిక్షణ మరింత ఆసక్తికరంగా సాగింది.

ఐదు అస్త్రాలు – పోలీసుల మైండ్ పవర్‌కు ఐదు మంత్రాలు

మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణలో ప్రధానంగా ఐదు కీలక అంశాలపై దృష్టి పెట్టారు.

1. ఒత్తిడి నిర్వహణ – స్ట్రెస్‌ను జయించడం ఎలా?

ఉద్యోగ సంబంధిత తీవ్రమైన, దీర్ఘకాలిక ఒత్తిడిని తగ్గించుకుని ప్రశాంతంగా ఉండే పద్ధతులు నేర్పించారు. కోపం వచ్చినప్పుడు, ఒత్తిడి పెరిగినప్పుడు శ్వాస వ్యాయామం, ధ్యానం, ఆలోచనలను మార్చుకోవడం వంటి సులభమైన మెళకువలను ప్రాక్టికల్‌గా చేయించారు.

2. భావోద్వేగ నియంత్రణ – క్లిష్ట సమయంలో సంయమనం

క్లిష్ట పరిస్థితుల్లో సంయమనం, సహనం, సానుభూతితో వ్యవహరించే విధానాలు నేర్పించారు. బాధితులతో ఎలా మాట్లాడాలి, నిందితులతో ఎలా వ్యవహరించాలి, కుటుంబ సభ్యులతో ఒత్తిడిని పంచుకోకుండా ఎలా ఉండాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు.

3. వ్యసనాల నివారణ – మత్తు నుంచి ముక్తి

మత్తుపదార్థాలు, ఇతర వ్యసనాల దుష్ప్రభావాలు, వాటి నివారణ, పునరావాస మార్గాలపై వివరంగా చర్చించారు. ఒత్తిడి నుంచి తప్పించుకోవడానికి మద్యానికి బానిస కావడం పరిష్కారం కాదని, అది కుటుంబాన్ని, ఉద్యోగాన్ని నాశనం చేస్తుందని నిపుణులు హెచ్చరించారు.

4. ఆత్మహత్యల నివారణ – సహచరుడికి అండగా నిలవడం

మానసిక ఆందోళనల ముందస్తు సంకేతాలను గుర్తించడం, సహచరులకు అండగా నిలవడం, నిపుణుల సహాయం పొందడం వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. “ఒక పోలీసు బాధలో ఉంటే మరో పోలీసు గుర్తించి అండగా నిలవాలి. మాట్లాడటం కూడా ఒక చికిత్సే” అని నిపుణులు చెప్పారు.

5. మానసిక స్థైర్యం – ఎన్ని కష్టాలు వచ్చినా నిలబడటం

ప్రతికూల పరిస్థితులు, విధి సంబంధిత ఒత్తిళ్లను అధిగమించి మానసిక దృఢత్వంతో ముందుకు సాగడం ఎలాగో నేర్పించారు. ఓటమిని జయంగా మార్చుకోవడం, నెగెటివ్ ఆలోచనలను పాజిటివ్‌గా మార్చుకోవడం వంటి అంశాలప...

మహిళల ఆర్థిక స్వావలంబనకు పెద్దపీట...

మల్లంపల్లి, నవంబర్ 18 (విజన్ ఆంధ్ర): మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి స్వయం ఉపాధి ద్వారా కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. బుధవారం ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు ఉత్తర్వులను అందజేశారు.

మహిళా సంఘాలకు రూ. 20 కోట్ల రుణాలు.. ఆర్థికంగా ఎదగడానికి అవకాశం!

మహిళల ఆర్థిక స్వావలంబనకు స్వయం సహాయక సంఘాలు బంగారు బాట వేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. మహిళా సంఘాలకు ఒక్కో సంఘానికి రూ. 20 లక్షల వరకు రుణాలు, అందులో రూ. 10 లక్షల వరకు వడ్డీ లేని రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. మల్లంపల్లి మండలంలోని మహిళా సంఘాలకు ఇప్పటివరకు సుమారు రూ. 20 కోట్ల మేర రుణాలు అందించినట్లు వెల్లడించారు. మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా వ్యాపార రంగంలోనూ రాణించాలని, కిరాణా దుకాణాలు, వస్త్ర దుకాణాలు, పాల కేంద్రాలు, ఇతర స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. మహిళలకు అవసరమైన ఆర్థిక సహకారం అందిస్తూ వారి ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

మల్లంపల్లికి 215 కొత్త పింఛన్లు.. నిరుపేదలకు ఆర్థిక భరోసా!

మల్లంపల్లి మండల పరిధిలోని 10 గ్రామ పంచాయతీలకు మొత్తం 215 నూతన చేయూత పింఛన్లు మంజూరయ్యాయి. వీటిలో 54 మంది దివ్యాంగులు, 19 మంది ఒంటరి మహిళలు, నలుగురు గీత కార్మికులు, 138 మంది వితంతువులు ఉన్నారు.

గ్రామ పంచాయతీల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి:

- భూపాలనగర్ -- 18 - దేవనగర్ -- 17 - గుర్థారు తండా -- 10 - కోడిశాలకుంట -- 16
- మల్లంపల్లి -- 66 - మహమ్మద్ గౌస్‌పల్లి -- 24
- ముద్దునూరు తండా -- 13 - రామచంద్రాపూర్ -- 32
- శివతండా -- 9 - శ్రీనగర్ -- 10

రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా సుమారు 4.60 లక్షల మందికి చేయూత పింఛన్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత, గీత కార్మికులతో పాటు తలసేమియా బాధితులకు కూడా పింఛన్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. అర్హత ఉండి పింఛన్ రాని వారు ఆందోళన చెందవద్దని, వారి దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

మల్లంపల్లి మండల కేంద్రంలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు స్వయం ఉపాధి దుకాణాలను మంత్రి సీతక్క ప్రారంభించారు. మహిళలు వ్యాపారాలు ప్రారంభించేందుకు బ్యాంకుల సహకారంతో రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. మల్లంపల్లిలో ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. మహిళలు ఏర్పాటు చేస్తున్న చిన్న వ్యాపారాలను స్థానిక ప్రజలు ప్రోత్సహించాలని కోరారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని మంత్రి స్పష్టం చేశారు. అర్హత ఉండి ఇళ్లు మంజూరు కాని పేద కుటుంబాలు నిరాశ చెందవద్దని, తదుపరి విడతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని, మహిళా సంఘాల సభ్యులకు ఇంటి పునాది నిర్మాణం కోసం రూ. 50 వేల నుంచి రూ. లక్ష వరకు తక్కువ వడ్డీతో రుణాలు అందించే అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. మహిళల పేరుతో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తూ, పథకం నిబంధనల ప్రకారం రూ. 10 లక్షల వరకు బీమా రక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు.

మేడారం జాతరలో మహిళలకు రూ. 3 కోట్ల రుణాలు.. రూ. 9 కోట్ల వ్యాపారం!

మేడారం జాతరలో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. సుమారు 550 నుంచి 600 మంది మహిళలు వ్యాపారాలు చేసేందుకు ముందుకు రాగా, వారికి దాదాపు రూ. 3 కోట్ల రుణాలు అందించామని, జాతర సమయంలో వారు సుమారు రూ. 9 కోట్ల వ్యాపారం నిర్వహించారని వెల్లడించారు. రాబోయే గోదావరి పుష్కరాలు, ఇతర ఉత్సవాల్లోనూ మహిళలు వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.

మల్లంపల్లి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

మల్లంపల్లి మండల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల భవనాలు, వర్క్‌షెడ్ల నిర్మాణం, గ్రామాల్లో సీసీ, బీటీ రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్లు అందించేందుకు కృషి చేస్తామని, ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించాలని అధికారులకు సూచించారు.

కుటుంబ సంపాదన సభ్యుడిని కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు కుటుంబ ప్రయోజన పథకం కింద రూ. 20 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, మల్లంపల్లి మండలంలో ఇప్పటివరకు 81 కుటుంబాలకు ఈ సహాయం అందించినట్లు తెలిపారు. 60 ఏళ్ల దాటిన మహిళలను కూడా స్వయం సహాయక సంఘాల్లో చేర్చుకొని ఆర్థికంగా అండగా నిలవాలని సూచించారు.

నవంబర్ 19 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

నవంబర్ 19న రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ పథకం ద్వారా కుటుంబం ఎంపిక చేసుకున్న సభ్యుడు ఏ కారణంతోనైనా మరణిస్తే పథకం నిబంధనల ప్రకారం బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల బీమా రక్షణ కల్పించనున్నట్లు తెలిపారు. అర్హులైన కుటుంబాలు తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.

పింఛన్ల మంజూరు ఉత్తర్వులు అందుకున్న లబ్ధిదారుల వివరాలను అధికారులు వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి నాలుగైదు రోజుల్లో వారి బ్యాంకు ఖాతాల్లో పింఛన్ నగదు జమయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పేర్ల నమోదులో పొరపాట్లు, రెండుసార్లు నమోదైన దరఖాస్తులు, కార్యక్రమానికి హాజరుకాని లబ్ధిదారుల వివరాలను పునఃపరిశీలించి అర్హులకు న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, డీఆర్డీఓ చంద్రశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, సొసైటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మల్లంపల్లికి ప్రభుత్వ ఆసుపత్రి, 108 అంబులెన్స్ ఏర్పాటు చేస్తాం!

- బీఆర్ఎస్ నాయకుల వినతికి మంత్రి సీతక్క సానుకూల స్పందన

- ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సర్వే నిర్వహించి స్వాధీనం చేసుకోవాలని అధికారులకు ఆదేశాలు



మల్లంపల్లి:నవంబర్ 18 (విజన్ ఆంధ్ర): ములుగు జిల్లా నూతన మండలమైన మల్లంపల్లిలో ప్రభుత్వ ఆసుపత్రి, 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించడంతో పాటు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూముల ఆక్రమణలను తొలగించి తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కకు వినతిపత్రాలు అందజేశారు.

మల్లంపల్లిలో నిర్వహించిన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరైన సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు మంత్రిని కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

వైద్య సదుపాయాలపై మంత్రి హామీ

మల్లంపల్లి మండలంలో అత్యవసర వైద్య సేవలు అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అనారోగ్య పరిస్థితుల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయడంతో పాటు 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే మండలంలోని పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని కరువు మండలంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందిస్తూ మల్లంపల్లికి ప్రభుత్వ ఆసుపత్రి, 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సర్వేకు ఆదేశాలు

మల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్న విషయాన్ని నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి ప్రభుత్వ భూముల ఆక్రమణలను సహించేది లేదని స్పష్టం చేశారు. నూతన మండల కార్యాలయాల ఏర్పాటుకు ప్రభుత్వ భూమి అవసరం ఉన్నందున ఆక్రమణకు గురైన స్థలాలను సర్వే నిర్వహించి తిరిగి స్వాధీనం చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

మల్లంపల్లి మండల ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడంతో పాటు ప్రభుత్వ భూముల పరిరక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. మంత్రి ఇచ్చిన హామీలు త్వరితగతిన కార్యరూపం దాల్చాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, శ్రీనగర్ సర్పంచ్ ఆకుల మల్లేష్, మల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు చిదర సంతోష్, మండల బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు మొర్రి రాజు, మూడో వార్డు సభ్యుడు మహమ్మద్ పాషా, సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యువజన నాయకులు మహమ్మద్ చోటే, మెరుగు రాజు, యండి రంజాన్, యాకుబ్, నజీర్, అంజర్, మూడేడ్ల నవీన్, శంకర్, పెద్ది రాకేష్ రెడ్డి, నత్తి మొగిలి, మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు తదితరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాటిగూడలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తాం: సర్పంచ్ మడావి వెంకటేష్


బెల్లంపల్లి నవంబర్ 18 విజన్ ఆంధ్ర : కాసిపేట మండలం తాటిగూడ గ్రామపంచాయతీలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రత్నం సుకుమారి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు కార్డులు అందజేశారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మడావి వెంకటేష్ మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డులతో రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రౌతు సత్తయ్య, రాష్ట్ర యూత్ జనరల్ సెక్రటరీ రత్నం ప్రదీప్, డైరెక్టర్ పుత్తూరి సత్తయ్య, రేషన్ డీలర్ జానకి-శంకర్, కాంగ్రెస్ నాయకులు వైద్యం రమేష్, నందం, ఓల్లపు మహంకాళి, ప్రశాంత్, మడావి జమున, మడావి దేవు, సిడం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హిరాసుక ఆలయ నిర్మాణానికి ఏమ్మెల్యే సహకారం



గాదిగూడ, నవంబర్ 18(విజన్ ఆంధ్ర):మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న ఆదివాసీ హిరాసుక దేవాలయ నిర్మాణాన పనులను బుధవారం ఏమ్మెల్యే కోవ లక్ష్మి పరిశీలించారు.ఈ సందర్భంగా ఏమ్మెల్యే మాట్లాడుతూ.. హిరాసుక నిర్మాణానికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు.ఆలయ నిర్మాణం త్వరగా పూర్తాయి భక్తులకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. అధ్యాత్మిక వాతావరణాన్ని పెంపోదించడంలో ఆదివాసీ దేవాలయాలు కీలక పాత్ర పోస్తిస్తాయని తెలిపారు.మాజీ వైస్ ఎంపీపీ మార్షవనే యెాగేష్,ప్రధాన్ సమాజ్ మండల అధ్యక్షులు కొడవ దేవురావ్,ఇంద్రవెల్లి మార్కెట్ వైస్ చేర్మెన్ సోయం మారుతీ,తుడుందెబ్బ మండల అధ్యక్షులు వానులే దావుజీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిడాం వామన్,గేడం పర్సురామ్,తుడుందెబ్బఉప అధ్యక్షులు కుడ్మేత భారత్,ఆత్రం వామన్, మెస్రం వెంకటేష్,రూపుదేవ్,

ఎస్టి గిరిజన ఆశ్రమ పాఠశాలలో అవకతవకలపై ఎస్టీవో ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 18 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల ఎస్టీ బాలికల హాస్టల్‌లో అవకతవకలు జరిగాయని డెమొక్రటిక్ హూమెన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు ఆరోపణలు చేశారు.సమగ్ర విచారణ జరుపాలని జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులకు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని పూల్ నాయక్ తండా,మీర్జాపూర్ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల ఎస్టీ బాలికల హాస్టల్‌లో విద్యార్థినులకు అందించాల్సిన ప్రభుత్వ సంక్షేమ సదుపాయాలు, ఆహార సరఫరా,బ్లాంకెట్ల పంపిణీ,విద్యార్థుల హాజరు రికార్డులు,సీసీ కెమెరాలు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణలో అవకతవకలు జరిగినట్లు విద్యార్థినులు, తల్లిదండ్రుల తెలిపారన్నారు.ఈ నేపథ్యంలో డెమొక్రటిక్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పెందోట భూశంకరాచారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌తో పాటు ఐదుగురు ఉన్నతాధికారులకు అధికారిక ఈ-మెయిల్ ద్వారా ఫిర్యాదు పంపించడం జరిగిందన్నారు.

అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం!

- గంగారంలో 23 మంది లబ్ధిదారులకు నూతన ఆసరా పింఛన్ల పత్రాల పంపిణీ!
- పేద కుటుంబాలకు ఆసరా పింఛన్లు ఆర్థిక భరోసా : సర్పంచ్ సరిత అశోక్

కొండాపూర్, (విజన్ ఆంధ్ర । నవంబర్ 18) : మండల పరిధిలోని గంగారం గ్రామంలో 23 మంది అర్హులైన లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్ల పత్రాలను గ్రామ సర్పంచ్ సరిత అశోక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రభుత్వం అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, గీత కార్మికులకు సామాజిక భద్రత కల్పించే ఉద్దేశంతో మంజూరు చేసిన పింఛన్ల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సరిత అశోక్ మాట్లాడుతూ ఆసరా పింఛన్లు పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ప్రతి నెలా అందే పింఛను ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక చేయూత లభిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధాప్యంలో ఉన్నవారు, భర్తను కోల్పోయిన మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులకు ఈ పింఛన్లు ఎంతో ఆసరాగా నిలుస్తాయని తెలిపారు.
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. గ్రామంలో అర్హత కలిగి ఇంకా పింఛన్లు పొందని వారు ఉంటే వారి వివరాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. పేదల సంక్షేమం, గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వానికి, తమకు సహకరించిన ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్ సంతోష్ శేఖర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గోపాల్, మాజీ ఎంపీటీసీ కాంత్తయ్య,వార్డు సభ్యులు అనిల్, గ్రామ పెద్దలు హనుమంత్ రెడ్డి గ్రామస్తులు, నూతన పింఛన్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లుట్లలో కడకంచి శ్రీశైలం మృతి

- పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ



లింగాల గణపురం నవంబర్ 18 (విజన్ ఆంధ్ర):జనగామ జిల్లా లింగాల ఘణపురం మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన కడకంచి శ్రీశైలం మృతి చెందడంతో బుధవారం వారి నివాసానికి వెళ్లిన గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, వార్డు సభ్యులు వేల్పుల శోభారాణి, బత్తిని వేణు, గొరిగే సందీప్, గొరిగే సాయిలు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నర్సింగ రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు మాచర్ల మహేందర్, మాజీ ఎంపీటీసీ మోటే వీరస్వామి, నాయకులు గొరిగే మల్లయ్య, కొయ్యడ రామలింగం, కుర్రేముల రమేష్, జెగ్గం ఆనంద్, గడ్డం యాదగిరి, కడకంచి రాజకుమార్, బొజ్జం లక్ష్మణ్, నర్సింగ కిరణ్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

ఎమ్మెల్యే పాయల్ శంకర్‌పై ఆరోపణలు అవాస్తవం

- బీజేపీ రాష్ట్ర నాయకుడు నగేష్

ఆదిలాబాద్ అర్బన్, నవంబర్ 18 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే పాయల్ శంకర్‌పై చేస్తున్న ఆరోపణలను బీజేపీ రాష్ట్ర నాయకుడు నగేష్ తీవ్రంగా ఖండించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అమెరికా నుంచి వచ్చినప్పటి నుంచి కంది శ్రీనివాస్ రెడ్డి తన మాటలతో ప్రజలకు వినోదం పంచుతున్నారని ఎద్దేవా చేశారు. గతంలో మాజీ మంత్రి జోగు రామన్నపై విమర్శలు చేసిన ఆయన, నేడు ఆయనతోనే జతకట్టి ఎమ్మెల్యే శంకర్‌పై ఎలాంటి ఆధారాలు లేకుండా భూకబ్జా ఆరోపణలు చేయడం తగదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉందని, కబ్జాలు జరిగి ఉంటే దర్యాప్తు జరిపించుకోవాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ హయాంలో ఎయిర్‌పోర్ట్ మంజూరు, ఇండస్ట్రియల్ కారిడార్ పనులతో పాటు ఆర్‌యూబీ, ఆర్ఓబీ నిర్మాణాలు పూర్తయి ఆదిలాబాద్



అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని నగేష్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ వాటా ఉందన్న విషయం కంది శ్రీనివాస్ రెడ్డికి తెలియదా అని ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మెజారిటీ వచ్చినా, కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందంతో కాషాయ జెండా ఎగరకుండా అడ్డుకున్నాయని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆ రెండు పార్టీలకు తగిన బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జోగు రవి, జీవన్, శ్రీకాంత్, మనోజ్, శివ, సతీష్, బొమరెడ్డి, విలాస్ తదితరులు పాల్గొన్నారు.

పదవీకాలం ముగిసినా ప్రజల గుండెల్లో.....
చెరగని ముద్ర

- ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు ఎర్ర చంద్రశేఖర్
- తాజా మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్‌పై ప్రత్యేక కథనం



జన్నారం, నవంబర్ 15 (విజన్ ఆంధ్ర): పదవులు వస్తుంటాయి.. పోతుంటాయి. కానీ ప్రజలకు చేసిన సేవలు, ఆపద సమయంలో అందించిన అండదండలు మాత్రం చిరకాలం గుర్తుండిపోతాయి. పదవీకాలం ముగిసినా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుని, కష్టాల్లో ఉన్నవారికి నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్న నాయకుడిగా తాజా మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. రాజకీయాల్లో పదవుల కోసం కాకుండా ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల్లో పాలుపంచుకుంటూ తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు.

జన్నారం మండల రాజకీయ చరిత్రలో ఎందరో నాయకులు వివిధ పదవులను చేపట్టి ప్రజాసేవ చేసినప్పటికీ, కొందరు మాత్రమే తమ పనితీరుతో ప్రజల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించుకుంటారు. అలాంటి అరుదైన నాయకుల్లో ఎర్ర చంద్రశేఖర్ ఒకరని ఆయన అభిమానులు, స్థానిక ప్రముఖులు పేర్కొంటుంటారు. 2019లో జడ్పీటీసీగా విజయం సాధించి ప్రజాప్రతినిధిగా బాధ్యతలు చేపట్టిన ఆయన, తనదైన శైలిలో రాజకీయ, సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించారు.

పేద కుటుంబం నుంచి.. ప్రత్యేక గుర్తింపు వరకు!

సాధారణ పేద కుటుంబంలో జన్మించిన ఎర్ర చంద్రశేఖర్ తన కష్టార్జితం, పట్టుదల, నిరంతర శ్రమతో అంచెలంచెలుగా ఎదిగారు. నేడు రాజకీయంగా ఏ పదవికి పోటీ చేసినా తనకంటూ ప్రత్యేక గుర్తింపు ఉండే స్థాయికి చేరుకోవడం వెనుక ఎన్నో ఏళ్ల కృషి ఉంది. తన ఎదుగుదలకు ముగ్గురు తమ్ముళ్ల సహకారం, తల్లిదండ్రుల ఆశీర్వాదాలే ప్రధాన కారణమని ఆయన పలుమార్లు పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో పాటు తనపై నమ్మకం ఉంచిన ప్రజల ఆదరణే తనకు కొండంత బలమని భావిస్తుంటారు.

ఆపదలో ఉన్నవారికి అండగా రాఘవేంద్ర ట్రస్టు!



రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా సేవా భావం కలిగిన వ్యక్తిగా చంద్రశేఖర్‌కు మంచి గుర్తింపు ఉంది. ఎవరైనా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, అనారోగ్యంతో బాధపడుతున్నారని, కుటుంబంలో ఆపద వచ్చిందని తెలిసిన వెంటనే తన వంతు సహాయం అందించేందుకు ముందుంటారని స్థానికులు చెబుతున్నారు. రాఘవేంద్ర ట్రస్టు ద్వారా పలువురు పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ వారి కష్టాల్లో పాలుపంచుకుంటున్నారు. సహాయం కోసం తన వద్దకు వచ్చిన వారిని నిరాశపరచకుండా ఆదుకోవాలనే ఆలోచన ఆయనలో ఉందని అభిమానులు అంటుంటారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలకు చేయూత..
- ఆలయాల అభివృద్ధికి విరాళాలు!

సామాజిక సేవతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలపైనా ఆయనకు ప్రత్యేక ఆసక్తి ఉంది. మండలంలోని గ్రామాల్లో ఆలయ నిర్మాణాలు, పునర్నిర్మాణాలు, జాతరలు, ఉత్సవాలు జరిగినప్పుడు తన వంతు విరాళాలు అందిస్తూ ప్రోత్సహిస్తున్నారు. గ్రామాల్లో నిర్వహించే ధార్మిక, సామాజిక కార్యక్రమాలకు సహకారం అందించడం ద్వారా ప్రజలతో తన అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకుంటున్నారు.

వ్యాపార రంగంలో అంచెలంచెలుగా ఎదుగుదల!

చిన్న స్థాయిలో వ్యాపారాన్ని ప్రారంభించిన చంద్రశేఖర్ నేడు తన కృషితో రాష్ట్రవ్యాప్తంగా ఎగుమతులు చేసే స్థాయికి ఎదిగారు. వ్యాపార రంగంలో ఎదురైన ఒడిదుడుకులను అధిగమిస్తూ, పట్టుదలతో ముందుకు సాగడం ద్వారా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. వ్యాపార అభివృద్ధితో పాటు స్థానిక ప్రాంతానికి ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆలోచనతో రైస్ మిల్లును స్థాపించారు. దీని ద్వారా స్థానికులతో పాటు ఇతర ప్రాంతాలు, రాష్ట్రాలకు చెందిన పలువురికి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలుస్తోంది.

విద్యారంగానికి పెద్దపీట.. పేద విద్యార్థులకు అండ!











ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఆలోచనతో ఆయన విద్యారంగంలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. మండలంలో పాఠశాల, జూనియర్ కళాశాల స్థాపనతో ప్రారంభమైన ఆయన విద్యాసేవలు నేడు ఇతర మండలాలకు సైతం విస్తరించాయి. పలు ప్రాంతాల్లో విద్యాసంస్థలను స్థాపించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఫీజుల్లో రాయితీలు కల్పిస్తూ వారికి ప్రోత్సాహం అందిస్తున్నారు.

విద్య అనేది ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో విద్యాసంస్థలను అభివృద్ధి చేయడం అభినందనీయమని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. చదువుకున్న యువతకు మంచి భవిష్యత్తు ఉండాలంటే విద్యాసంస్థల విస్తరణ ఎంతో అవసరమనే దృక్పథంతో ఆయన ముందుకు సాగుతున్నారు.

పదవి ఉన్నా.. లేకున్నా ప్రజల మధ్యే!

సాధారణంగా రాజకీయ పదవులు ఉన్నప్పుడు నాయకుల చుట్టూ ప్రజలు ఎక్కువగా కనిపిస్తుంటారు. కానీ పదవీకాలం ముగిసిన తర్వాత కూడా ప్రజలతో అనుబంధాన్ని కొనసాగించడం, వారి కష్టనుఖాల్లో పాలుపంచుకోవడం ఒక నాయకుడికి నిజమైన గుర్తింపు. ఈ విషయంలో ఎర్ర చంద్రశేఖర్ తనదైన ప్రత్యేకతను చాటుకుంటున్నారని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. రాజకీయాలు, వ్యాపారం, విద్య, సామాజిక సేవ ఇలా విభిన్న రంగాల్లో తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్నారు.

ప్రజల అవసరాలకు స్పందించడం, ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూతనివ్వడం, విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడడం వంటి కార్యక్రమాలే తనకు నిజమైన సంతృప్తినిస్తాయని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

మొత్తానికి.. మనిషికి పదవి గుర్తింపు తీసుకొస్తే, తన పనితీరుతో ఆ పదవికే గుర్తింపు తీసుకొచ్చిన నాయకుడిగా ఎర్ర చంద్రశేఖర్ నిలిచారని ఆయన అభిమానులు గర్వంగా చెప్పుకుంటున్నారు. భవిష్యత్తులో మరిన్ని బాధ్యతలు చేపట్టి జన్నారం మండల అభివృద్ధికి, ప్రజాసేవకు మరింత కృషి చేయాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు. పదవులు మారినా ప్రజలతో ఉన్న అనుబంధం మారకూడదనే నమ్మకంతో ముందుకు సాగుతున్న ఆయన రాజకీయ ప్రస్థానం భవిష్యత్తులో ఎలాంటి మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి.